చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

శుక్రవారం
హైదరాబాద్
28.02.2025

సంపుటి : 15 సంచిక: 171
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## నెట్ ప్రాక్టీస్‌కు రోహిత్ శర్మ డుమ్మా!

**న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌కు అటెండ్ అవుతాడా? లేదా?**

ఛాంపియన్స్ ట్రోఫీ – 2025 లో వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచిన టీమిండియా మంచి ఊపు మీద ఉంది. మార్చి 2న న్యూజిలాండ్‌తో జరగబోయే ఆఖరి లీగ్ మ్యాచ్‌లోనూ గెలువాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అకాడమీలో నెట్ ప్రాక్టీస్ చేస్తోంది. ఈ ప్రాక్టీస్ సెషన్‌కు కెప్టెన్ రోహిత్ శర్మ హాజరుకాలేదు. దాంతో రోహిత్‌కు ఏమైందా అని ఆయన ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్ పర్యవేక్షణలో రోహిత్ నెమ్మదిగా జాగింగ్ మాత్రమే చేశారు. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌కు తొడ కండరాల గాయం ఇబ్బంది పెట్టిందట. అందుకే ఆయన ప్రాక్టీస్ సెషన్‌లో చురుగ్గా పాల్గొనలేదట.






# హైదరాబాద్ రైజింగ్ ఆగదు

## ఉద్యోగ కల్పనలో తెలంగాణ నెంబర్ వన్

- **వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తా**
- **దేశ విదేశాల నుంచి వచ్చిన పెట్టుబడులు చూశాక తప్పదు**
- **అత్యధిక పెట్టుబడులు వచ్చాయని నేను గర్వంగా చెబుతున్నా**
- **మన వద్ద అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయ్**
- **డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, స్కిల్స్‌కు హబ్‌గా మారుస్తున్నాం**
- **హెచ్‌సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**
- **ఎమ్మార్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ**
- **పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులపై కీలక నిర్ణయాలు**

**చట్టం, హైదరాబాద్:**

దేశంలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని గర్వంగా చెబుతున్నానని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 'ప్రతిరోజూ బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంవోయూల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోంది. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచాం. మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయి. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు అన్నారు' అని సీఎం వివరించారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాం. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్‌కు హబ్‌గా మారుస్తున్నాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది..**

ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి ఖచ్చితంగా తెలియదు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను కొద్దిరోజుల కిందట ప్రారంభించుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం' అని రేవంత్ వ్యాఖ్యానించారు. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ భారతదేశానికి గర్వ కారణంగా నిలిచింది. ఇది 60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది. 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి.. అంచెలంచెలుగా హెచ్‌సీఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో.. దాదాపు 5 వేల మందితో కేఆర్‌సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్‌సీఎల్ టెక్ హైదరాబాద్‌లో గొప్ప పనులు చేస్తుంది' అని సీఎం వివరించారు.


### వివాదాలను పరిష్కరించాలి..

**పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎమ్మార్ ప్రతినిధుల సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ ప్రతినిధులు కోరారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయికు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయని అన్నారు.**

# 8 మంది ప్రాణాల కంటే సీఎంకు ఎన్నికలు ముఖ్యమా?

## ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగి ఆరు రోజులైనా ఇప్పటికీ రాలేదు

- **ముఖ్యమంత్రికి ఎందుకింత బాధ్యతారాహిత్యం?**
- **మంత్రులు పొద్దున వస్తున్నరు.. సాయంత్రం పోతున్నరు**
- **హెలికాప్టర్ నుంచి చూస్తే.. సొరంగం ఏమన్న కనిపిస్తదా?**
- **కార్మికుల ప్రాణాలు కాపాడటం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా?**
- **కాంగ్రెస్ నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్**
- **గోదావరిపై ఏపీ సర్కార్ బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే రేవంత్ నోరెత్తడం లేదు**
- **కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపాటు**



**చట్టం, హైదరాబాద్:**

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన జరిగి ఆరు రోజులైనా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ రాలేదు.. ఎందుకింత బాధ్యతారాహిత్యం..? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. టన్నెల్‌లోకి వెళ్లేందుకు మాకు అనుమతి ఇవ్వలేదు. సహాయ చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ప్రజాప్రతినిధులం మంత్రిని కలవకూడదా..? ప్రమాదానికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడకూడదా..? ఇదెక్కడి ప్రజా పాలన..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు నిలదీశారు. ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమే. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా..? కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు..సాయంత్రం పోతున్నారు..ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి నోరెత్తడం లేదు. కృష్ణా జలాలపై మేము నిలదీసిన తర్వాత కేఆర్ఎంబీ వద్దకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**పూర్తిగా ఫెయిల్ అయ్యారు..**

ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు వెళ్లే ముందు హైదరాబాద్ హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ ఘటనలో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. దాదాపు ఐదు రోజులు పూర్తవుతున్నప్పటికీ సహాయక చర్యలు కనీసం ప్రారంభం కాలేదు.



# ఈసీ ఆఫీస్ ముందు నిరవధిక దీక్ష చేస్తా


- **పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాలో అవకతవకలు**
- **ఓటర్ల జాబితాను సరిచేసి, తప్పుడు ఓటర్లను తొలగించాలి**
- **పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు**

**చట్టం, హైదరాబాద్:**

పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సంఘం సాయంతో ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో బీజేపీ చేర్చుతోందని దుయ్యబట్టారు. వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేపడతానని హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం తృణమూల్ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడిన దీదీ.. భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్‌ను నియమించడంపైనా ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. 2006లో భూసేకరణ వ్యతిరేక ఆందోళనల క్రమంలో చేపట్టిన 26 రోజుల నిరాహార దీక్షను ఆమె గుర్తుచేశారు. ఓటర్ల జాబితాను సరిచేసి, తప్పుడు ఓటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈసీ కార్యాలయం ముందు దీక్ష చేపడతానని అన్నారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు హరియాణా, గుజరాత్ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో చేర్చుతోందని మమతా బెనర్జీ ఆరోపించారు.

**అక్కడ అదే తరహా వ్యూహాలు..**

ఢిల్లీ, మహారాష్ట్రల్లోనూ బీజేపీ ఈ తరహా వ్యూహాలను అమలు చేసిందని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే విజయం సాధించలేమని బీజేపీకి తెలుసునని, అందుకే తప్పుడు జాబితాను రూపొందించే పనిలో పడిందన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇక్కడ రావని, బయట వ్యక్తులు బెంగాల్‌ను స్వాధీనం చేసుకోవడాన్ని తాము అనుమతించబోమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకు 215 చోట్ల విజయం సాధిస్తామని మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు.




# హిందీ వల్లే 25 భాషలు కనుమరుగు

- **హిందీ-సంస్కృతం అమలు వల్ల తమిళ సంస్కృతికి నష్టం**
- **తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కీలక వ్యాఖ్యలు**

**చెన్నై:** హిందీ భాషకు వ్యతిరేకంగా తమిళనాడు తన పోరాటాన్ని ఉదృతం చేసింది. ఆ భాషను ఎట్టి పరిస్థితిలో అమలు చేయబోమని ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళ భాషను, తమిళ సంస్కృతిని కాపాడుకునేందుకు పోరాటం చేస్తానన్నారు. హిందీ భాషను కచ్చితంగా నేర్చుకోవాలన్న నిబంధనను వ్యతిరేకిస్తున్నామని, హిందీ భాష ఓ మాస్క్ అయితే, సంస్కృతం ఓ కనిపించని ముఖం అన్నారు. పార్టీ కార్యకర్తలకు రాసిన లేఖలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. మూడు భాషలు నేర్చుకోవాలని కేంద్ర సర్కారు కొత్తగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తెచ్చిన విషయం తెలిసిందే. అయితే కేంద్ర నిర్ణయాన్ని డీఎంకే వ్యతిరేకిస్తున్నది. బీహార్, యూపీ, మధ్యప్రదేశ్‌లో మాట్లాడే మిథిలీ, బ్రజ్‌భాషా, బుందేల్‌ఖండ్, అవధి లాంటి స్థానిక భాషలు.. హిందీ భాష ఆధిపత్యం వల్ల నాశనమైనట్లు స్టాలిన్ తన లేఖలో తెలిపారు.

# కేసీఆర్, హరీశ్ ఆదేశాలతోనే లొకేషన్ మార్పు

- **నాటి సీఎం సూచనల మేరకే నీటిని స్టోర్ చేశాం**
- **జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు తెలిపిన అధికారులు**
- **డిజైన్, డీపీఆర్, నిర్మాణ సంస్థలు, ప్రభుత్వానికి మధ్య ఒప్పందాలపై ప్రశ్నలు**
- **కాగ్ ఇచ్చిన నివేదిక నిజమేనా అని అడిగిన కమిషన్ చీఫ్**
- **పనుల ఆలస్యంపై ఏజెన్సీలకు ఎప్పుడైనా పెనాల్టీలు వేశారా అని ఆరా**
- **తెలియదు.. గుర్తు లేదంటూ ఈఎన్‌సీ మురళీధర్ రావు సమాధానం**



**చట్టం, హైదరాబాద్:**

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ జరుపుతోన్న విచారణ గురువారం కాస్త వాడి వేడిగా సాగింది. ఈ కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్‌సీలు నల్ల వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు, హరి రామ్, సీడీఓ మాజీ సీఈ నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. తొలుత నల్ల వెంకటేశ్వర్లను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్.. క్రాస్ ఎగ్జామిన్ చేశారు. ఆ క్రమంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ ఎందుకు మార్చారంటూ ఆయన్ని పీసీ ఘోష్ ప్రశ్నించారు. దీంతో నల్లా వెంకటేశ్వర్లు సమాధానమిస్తూ.. గ్రావిటీ కెనాల్ పొడవు తగ్గించడం, కెపాసిటీ పెంచడం, అటవీ భూముల సేకరణ తగ్గించడం, ఎత్తిపోతలు, విద్యుత్ భారం తగ్గించడానికి బ్యారేజిల నిర్మాణ స్థలాలను మార్చినట్లు కమిషన్‌కు ఆయన సోదాహరణగా వివరించారు. అలాగే ఎవరి సూచనల మేరకు లొకేషన్ మార్చారంటూ మరో ప్రశ్నను ఆయనకు కమిషన్ సంధించింది. సీఈ నుంచి వచ్చిన సూచనల మేరకే బ్యారేజ్ నిర్మాణ స్థలాలు మార్చినట్లు తెలిపారు. ఇక ఎవరి ఆదేశాల మేరకు బ్యారేజీలో నీరు స్టోర్ చేశారంటూ కమిషన్ ప్రశ్నించగా.. నాటి సీఎం కేసీఆర్ సూచనల మేరకే నీటిని స్టోర్ చేశామని పేర్కొన్నారు.

**మీరు అప్పడే మరిచిపోయారా?..**

పనుల ఆలస్యంగా చేసినందుకు ఏజెన్సీలకు ఎప్పుడైనా పెనాల్టీలు వేశారా? అని కమిషన్ ప్రశ్నించగా.. అలాంటి పని తాము ఎప్పుడు చేయలని కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు సమాధానమిచ్చారు. బ్యారేజ్‌ల నిర్మాణ సమయంలో సరిగ్గా మానిటర్ చేయలేదని ఒప్పుకుంటారా ? అన్న కమిషన్ ప్రశ్నకు .. బ్యారేజ్ నిర్మాణ సమయంలో తాను తరచూ వెళ్లేవాడినని ఆయన స్పష్టం చేశారు. రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రతి ప్రశ్నకు రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావు తెలియదు.. గుర్తు లేదంటూ సమాధానమిచ్చారు. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కొంత అసహనం వ్యక్తం చేస్తూ.. మీరు ఎప్పుడు విధుల నుంచి రిటైర్ అయ్యారంటూ మురళీధర్ రావును సూటిగా ప్రశ్నించారు. తాను 2024, ఫిబ్రవరిలో రిటైర్డ్ అయ్యానంటూ మురళీధర్ రావు సమాధానమిచ్చారు. దీంతో మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తాను ఇచ్చిన తీర్పులు ఇప్పటికీ తనకు గుర్తు ఉన్నాయన్నారు. మీరు అప్పుడే మరిచిపోయారా? అంటూ జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాను మెమరీ లాస్ అయినట్లు మురళీధర్ రావు సమాధానమిచ్చారు. దీంతో పుస్తకాలు చదవితే జ్ఞాపకశక్తి పెరుగుతుందంటూ రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావుకు కమిషన్ సూచించింది.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



**చట్టం న్యూస్ కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎవరు కూడా పోటీ చేయలేదన్నారు. ప్రస్తుతం పోటీ చేసిన రెండు ప్రధాన అభ్యర్థులు కులం, మతం గురించి మాట్లాడడం సరికాదని సూచించారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని సరైన అభ్యర్థిని ఎన్నుకోవడంలో తమ వంతు కృషి చేయాలని అన్నారు.

# మార్చి 3 నుంచి 5 వరకు దివ్యాంగుల అంచనా శిబిరం

- **దివ్యాంగులకు ఉచిత సలహాలు, ఉపకారణాలను అందించడం కోసమే**
- **ఆసక్తి గల దివ్యాంగులు శిబిరాలకు హాజరు కావాలి**
- **జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఉమా హారతి**



చట్టం వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో మార్చి 03 నుండి నుండి మార్చి 05 వరకు 3 రోజుల పాటు దివ్యాంగుల అంచనా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ ధర్మ విద్యాలయం శిబిరానికి ప్రతిపాదిస్తున్నామని తెలిపారు భారత ప్రభుత్వ ఎడిఐపీ పథకం కింద గుర్తించబడిన, అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయాలు ఉపకరణాలను అందించడం కోసం వికారాబాద్ జిల్లాలో భారత ప్రభుత్వ ఎడీఐపి పథకం కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిల్స్ హ్యాండ్ ప్రొపెల్డ్ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్ హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను సూచించడానికి 03 రోజుల శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది కావున పైన పేర్కొన్న తేదీలలో ఆసక్తి గల దివ్యాంగులు శిబిరాలకు హాజరు కావాలన్నారు. వైకల్య ధృవీకరణ పత్రం అన్ని సహాయాలు, ఉపకరణాలకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరి కలిగి ఉండాలని సంబంధిత దివ్యాంగ కాబోయే లబ్దిదారుడు లేదా వారి సంరక్షకుల అన్ని వనరుల నుండి నెలవారీ ఆదాయం 22,500 రూపాయలు లేదా అంతకంటే తక్కువ ఉన్నట్లు చూపించే ఆదాయ రుజువు కాపీ కలిగి ఉండాలని ఆమె తెలిపారు ప్రభుత్వం అధికారి ఎమ్మెల్యే, ఎంపీ ధ్రువీకరణ లేదా బిపిఎల్ రేషన్ కార్డ్ లేదా దివ్యాంగ పెన్షన్ రుజువు ద్వారా జారీ చేయబడి ఉండాలని తెలిపారు. దివ్యాంగ జన ఆధార్ కార్డు కాపీ, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కలిగి ఉండాలని ఆమె తెలిపారు. సమాచారం నిమిత్తం 8179432874 ఫోన్ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా అసిస్టెంట్ కలెక్టర్ తెలిపారు.ఇది సదరం క్యాంపు కాదని, ఇక్కడ ఎటువంటి సర్టిఫికెట్స్ ఇవ్వబడవు. సర్టిఫికెట్స్ ఉన్నవారికి ఉచితంగా సహాయాలు అందించడానికి రిజిస్ట్రేషన్ చేసే క్యాంపుగా గుర్తించాలని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు



**చట్టం శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలో జిల్లా సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, స్వరూప దంపతులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, స్వాతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకలలో భాగంగా గురువారం ఉమామహేశ్వరుల కళ్యాణ వేడుకలను వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో వేద పురోహితుల మంత్రోచ్చరణాలు భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా రెడ్డి దంపతులు జరిపించగా, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కళ్యాణ వేడుకలకు విచ్చేసిన భక్తులకు పబ్బ మహేష్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ వేడుకలలో జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గౌరె వెంకటరెడ్డి, వాకిటి హనుమంతరెడ్డి, బాసంపల్లి రామగౌడ్, కల్లూరి ముత్యాలు, మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగం విజయవెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కాముని నగేష్, పైనం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు అందించిన మన్సూర్



**చట్టం, శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల, రత్నాపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరు అయిన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ గురువారం అందజేశారు. ఈసందర్భంగా మన్సూర్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందించే సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు ఆర్థికంగా కొంత ఊరటనిస్తాయని ఆయన అన్నారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డికి బాధిత కుటుంబాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లూరి ముత్యాలు,నారాయణరావు, చెంది అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాస్, నువ్వుల దశరథ, మాజీ సర్పంచులు బొగ్గుల సాలమ్మ, శంకర్, బొగ్గుల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, నాగ్యారి యాదగిరి, చిక్కుడు బాలేష్, గణేష్, పిల్లి మధు, చిక్కుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

- **పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డిఓ, డిఎస్పి**
- **82శాతం పోలింగ్ నమోదు**



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. తహసిల్దార్ తెలిపిన వివరాల ప్రకారం 82శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. మండల కేంద్రంలో పూర్తిగా 713 ఓట్లు ఉంటే అందులో దాదాపు 592 ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసిల్దార్ సతీష్ రెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, ఎల్లారెడ్డి ఆర్డిఓ మన్నే ప్రభాకర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, గాంధారి స్థానిక ఎస్ఐ ఆంజనేయులు పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.

# ఉపవా దీక్షలు విరమించిన శివ భక్తులు



**చట్టం ధర్పల్లి. ;**శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు గురువారం శివాలయాల్లోని దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని తమ ఉపవాస దీక్షలు విరమించారు. ఉదయం నుండి మండలంలోని శివాలయాల్లో భక్తులు శివ నామస్మరణతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# షాద్ నగర్ డివిజన్ సమీక్ష సమావేశంలో పలు కీలక ఆదేశాలు

- **గర్భిణీల సంరక్షణ, శిశు టీకాకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
- **అన్ని గర్భిణీల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.**
- **2 సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు తప్పకుండా వెయ్యాలి.**
- **30+ వయస్సు వారికి బి.పి & షుగర్ పరీక్షలు నిర్వహించాలి.**
- **వడదెబ్బ నివారణ & ప్రథమ చికిత్సపై శిక్షణ.**
- **హెల్త్ సూపర్వైజర్లు, డీఈఓలు, ఏఎన్ఎంలు పలు సూచనలు చేసిన**
- **డాక్టర్ వి. విజయలక్ష్మి, డిప్యూటీ డిఎం & హెచ్ఓ**

**చట్టం,షాద్ నగర్ ప్రతినిధి: –** షాద్ నగర్ డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (PHCs) కార్యనిర్వహణపై సమీక్షా సమావేశం డిప్యూటీ డిఎం & హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, డీఈఓలు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ విజయలక్ష్మి గర్భిణీల సంరక్షణ, శిశు టీకాకరణ, బి.పి & షుగర్ పరీక్షలు మరియు వడదెబ్బ నివారణపై కీలక సూచనలు అందించారు. అన్ని గర్భిణీల ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఈడిడి డేటా నమోదు తప్పనిసరి అని ఏఎన్ఎంలకు నిర్దేశించారు. 2 సంవత్సరాల లోపు పిల్లలందరికీ టీకాలు తప్పకుండా వేయాలని, 30 సంవత్సరాలకు మించిన వారికి బి.పి & షుగర్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వడదెబ్బ నివారణ మరియు ప్రథమ చికిత్సపై హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు ఏఎన్ఎంలకు శిక్షణ అందించారు. డేటా అప్డేట్ & రిపోర్టింగ్పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమృత జోసెఫ్, డాక్టర్ హరికిషన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ నికిత, డాక్టర్ కార్తీక్ మరియు హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# రాజరాజేశ్వర ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**(చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలను నిర్వహించారు. భక్తులు భారీగా చేరుకొని అంగ రంగ వైభోగంగా వేడుకలను జరుపుకున్నారు. అపర్ణ రెడ్డి మాధవి సిల్క్ వీరి బృందంతో కళా ప్రదర్శనను ప్రజలకు చూపించారు. దక్షిణాది కాంచిగా పేరొందిన వేములవాడలో ఈ అవకాశం దొరకడం స్వామి వారి ఆశీస్సులు అని కొనియాడారు. మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్



**చట్టం ధర్పల్లి.;** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ధర్పల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసినట్లు అధికారి ని మాలతి తెలిపారు. మండలంలో మొత్తం 468 మంది గ్రాడ్యుయేట్లు 31 మంది ఉపాధ్యాయులు ఉండగా, పట్టభద్రుల్లో ఐదు ఓట్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 39 ఓట్లు పోలింగ్ ద్వారా నమోదయ్యాయని, ఉపాధ్యాయులు 26 మంది పోలింగ్లో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని సూచించారు.

# రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి

- **11 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్**



**చట్టం, రామకృష్ణాపూర్:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల ప్రదీప్ అనే ఇంట్లో బుధవారం రాత్రి కొంతమంది జూదరులు రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నారని పక్క సమాచారం తెలుసుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న 11 జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 38,290/రూపాయల నగదు, 4 మోటార్ సైకిల్స్, ఒక కారు, 11 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో మంచిర్యాలకు చెందిన వారు 9 మంది కాగా రామకృష్ణాపూర్ కు చెందిన వారు ఇద్దరు వ్యక్తులు ఉన్నారని ఎస్సై తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్



**చట్టం చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. మండల తాసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు 425 ఓట్లు ఉండగా 379 ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. పోస్ట్ బ్యాలెట్ ద్వారా 10 ఓట్లు, 134 పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు పురుషులు 266, మహిళలు 133 తమ ఓటును వినియోగించుకున్నారు. 83 పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు 13 ఓటును వినియోగించుకున్నారు. రెంజల్ ఎస్సై సాయన్న ఆదేశాల మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొసీడింగ్ అధికారులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ



- **రోడ్ల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసిన స్పీకర్**

చట్టం, వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాకు అధిక నిధులు కేటాయించి రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మర్పల్లి మండలంలో 3.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కల్కోడ గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.62 కోట్ల రూపాయల వ్యయంతో అదేవిధంగా రావులపల్లి గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.87 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు పునరుద్ధరణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు.అనంతరం రావులపల్లి గ్రామంలో శ్రీ పార్వతీ సమేత పీతాంబరేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పూజా, కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని, గుడి చుట్టూ ప్రదక్షిణలు గావించి పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇఇ శ్రవన్ ప్రకాష్, డిఇ శ్రీధర్ రెడ్డి, పంచాయత్ రాజ్ డీఇ జితేందర్, తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామలింగేశ్వర స్వామివారి 53వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**చట్టం, హయత్ నగర్:** హయత్ నగర్, అన్మగల్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీరామలింగేశ్వర స్వామివారి 53వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. గురువారం ఆలయ అర్చకులు మఠం శివుడు, జనమంచి శేఖర్ శర్మ, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి, అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శివనామ స్మరణతో ఆలయం మార్మోగింది. కళ్యాణంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పిసాటి సత్తి రెడ్డి మాట్లాడుతూ.. గత 52 సంవత్సరాలుగా మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి పాడిపంటలు చక్కగా పండాలని, రైతు సోదరులు సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ బండారి శ్రీనివాస్, సెక్రటరీ బండారి స్వామి, జాయింట్ సెక్రటరీ కొత్తపల్లి లింగాచారి, కోశాధికారి కళ్లెం పద్మా రెడ్డి, స్థానికులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు రాజ్యాంగం కల్పించిన ఒక హక్కు : ఎమ్మెల్యే సునీతారెడ్డి



**చట్టం, శివ్వంపేట :** ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం కోసం రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు అనేది ఒక వజ్రాయుధం లాంటిందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం జరుగగా శివ్వంపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరికీ భయపడకుండా, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమకు నచ్చిన వారికి ఓటు వేసుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ కమలాద్రితో కలిసి పర్యవేక్షించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ శివకుమార్, వాకిటి హనుమంతరెడ్డి, దొంతిరెడ్డి సంతోష్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, జిన్నారం మహిపాల్ రెడ్డి, గొల్ల చంద్రకళ శ్రీశైలం, కల్లూరి వెంకటేష్, పానగారి వెంకటేష్, బొగ్గుల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సిలువేరి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పదవికి అర్హుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె.బి.చందర్ రెడ్డి

- **కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న మహోన్నత్య వ్యక్తి**
- **ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు డిమాండ్**
- **నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి**



**చట్టం గూడూరు :** దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబం జిల్లాలో ఏదైనా ఉందంటే అది జెన్నారెడ్డి కుటుంబం అని కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి అండగా వుంటూ కష్టం వచ్చింది అని ఎవరు తలుపు తట్టినా నేనున్న అంటూ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి పేర్కొన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 5 గురు ఎమ్మెల్యేలకు అత్యధికలి మెజార్టీని ఇచ్చిన జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా మెజారిటి కార్యకర్తలు, నాయకులు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. కావున ఏఐసీసీ, పీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంపై దృష్టి సారించి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఆయన కోరారు.

# మోగిపురుగు నియంత్రణ కోసం క్షేత్ర ప్రదర్శన

- **బాయర్ కంపెనీ వారి బికోటా తో సాధ్యం**
- **హర్షం వ్యక్తం చేసిన కంపెనీ ప్రతినిధులు, రైతులు**



**చట్టం /పరకాల ;**వరిలో మోగి పురుగు నియంత్రణ, పిలికలు,వేరు వ్యవస్థ అభివృద్ధి బాయర్ బికోటా తో సాధ్యమని బాయర్ ప్రతినిధులు అన్నారు.వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, అక్కలచెడ గ్రామంలో బాయర్ నూతన ఉత్పాదన అయినటువంటి బికోటా పై క్షేత్ర ప్రదర్శన చేశారు.ఈ క్షేత్ర ప్రదర్శనకి సుమారు 100 మంది రైతులు వచ్చారు.ఈ క్షేత్ర ప్రదర్శనలో రైతు వారి పద్ధతి,అదేవిధంగా బాయర్ కంపెనీ వారి బికోట వాడిన పద్ధతినీ పరిశీలించారు. రైతులు నేరుగా పొలం లోకి దిగి,బికోట వాడిన పొలంలో మోగి పురుగు లేదని,పిలికలు అధికంగా అభివృద్ధి చెందాయని, పచ్చదనం ఉందని ,దృఢమైన వేరు వ్యవస్థ ఉందని చెప్పారు. ఈ కొత్త ఉత్పాదన వస్తున్నందున మోగిపురుగు నియంత్రణ బాగుందని రైతులు హర్షం వ్యక్తం చేసారు. ఇదే సమయం లో బికోట ఎకరానికి 5 కిలోలు మరియు బికోట పనిచేయు విధానం పై కంపెనీ ప్రతినిధులు పి.శ్రావణ్ కుమార్ మరియు డా.రంగా రావు వివరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ టి . ఆశోక్ రెడ్డి,పి.నారాయణ రెడ్డి, సి.సి.యం జి. సతీష్,శివేష్ తో పాటు బాయర్ సీడ్ ప్రొడక్షన్ టీం కూడా పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



**చట్టం ఆర్మూర్:**పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ లో గల జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పట్టభద్రులందరూ, టీచర్స్ ఓటింగ్ను ప్రశాంతంగా వినియోగించుకున్నారని ఆర్మూర్ ఆర్డీవో రాజ గౌడ్ తెలిపారు. ఓటును వినియోగించుకోవడానికి వచ్చిన పట్టబద్రులకు, టీచర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది సహకారాలు అందించారన్నారు. ఉదయం కొంత మందకొడిగా సాగిన మధ్యాహ్నం బారులు దిరినా పట్టభద్రులు, టీచర్స్. నాలుగు గంటలకు ముగియాల్సిన పోలింగ్ కేంద్రాలు గంట ఆలస్యంగా ముగిశాయని, పట్టబదులు మొత్తం ఓటర్లు 3708 మంది ఉండగా 2087 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 1705, స్త్రీలు 1102 ఓటింగ్లో పాల్గొన్నారు. 75.70% పోలింగ్ నమోదు శాతం. పట్టబదులు ఉపయోగించుకున్నారని ఉపాధ్యాయుల ఓట్లు 456 మంది ఓట్లు ఉండగా 425 ఓట్లు పడ్డాయాని. పురుషులు 270, స్త్రీలు 155 మంది పాల్గొని ఓట్లు వేశారని. 93.20% ఉపాధ్యాయుల ఉపయోగించుకున్నారని స్థానిక ఎమ్మార్వో సత్యనారాయణ తెలిపారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న 2 క్లాస్ మేజిస్టేట్.**

ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో తన ఓటు హక్కును ఉపయోగించుకున్నారు.

**బిజెపి, కాంగ్రెస్ పార్టీల నానా హంగామా.**

పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరిని కలవరింపుగా, కలగొలుగా మాట్లాడుతూ, మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వమని ఆయా పార్టీలు పట్టభద్రులు ఉపాధ్యాయులకు సూచించారు.

**కానరాని ఇండిపెండెంట్ల అభ్యర్థులు.**

పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఇండిపెండెంట్ల అభ్యర్థుల ఉనికి కనిపించలేదు. మొదటి ప్రాధాన్యత ఓటు కొరకు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకుల యొక్క హడావుడి, హంగామా కనిపించింది.

**ఏసిపి. ఆధ్వర్యంలో పోలీసుల భారీ బందోబస్తు.**

మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎలక్షన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలింగ్ కేంద్రాల నుండి నుండి 100 మీటర్ల వరకు భారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఓటు యొక్క స్లిప్పు ఆధార్ గుర్తింపు కార్డు ఉంటేనే లోనికి అనుమతించారు. ఓటు వేయడానికి వచ్చిన సహాయకారులను బయట వేచి ఉండాలని సూచించారు.

**కనిపించని ట్రాఫిక్ పోలీసులు**

పోలింగ్ కేంద్రాలు జాతీయ రహదారి గుండా, పెర్కిట్ బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ట్రాఫిక్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను క్లియర్ చేయాల్సిన బాధ్యత ట్రాఫిక్ పోలీసులకు ఉంటే బస్టాండ్ వద్ద కనిపించలేదని పట్టబద్రులు, ప్రజలు, ఆవేదనకు గురయ్యారు. ఆర్మూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను ఏర్పాటు చేసి ఒక సీఐ తో పాటు ఎస్ఐ సిబ్బంది ఇక్కడే విధులు నిర్వహించే బాధ్యత ఉండాల్సింది వారి విధులు వేరే చోట వినియోగించుకున్నారేమో అని అనుమానాలు వ్యక్తం చేశారు ప్రజలు.

**సెల్ ఫోన్ కేంద్రాలు లేక ఇబ్బందుల్లో ఎమ్మెల్సీ ఓటర్లు.**

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలలో ఓటు వేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరి దగ్గర సెల్ ఫోన్ ఉండడం అనవాయితి. సెల్ ఫోన్ పెట్టుకోవడానికి వసతులు లేక కొంతవరకు ఇబ్బందిగా మారింది. అక్కడే పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది, మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది, సెల్ ఫోన్లు తమ వద్ద ఉంచుమని ఓటు వినియోగించుకున్న తర్వాత వారికి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ, ఆర్మూర్ సిఐ సత్యనారాయణ గౌడ్, పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యా శాఖ అధికారికి ఘనంగా సన్మానం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం రోజు విద్యా శాఖ అధికారి కార్యాలయంలో ఆర్మూర్ మండల ప్రైవేట్ స్కూలు అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ పిల్లల సమగ్ర విద్యాభివృద్ధికి ప్రైవేట్ పాఠశాలలు భాగస్వామ్యం కావాలన్నారు. నాణ్యమైన విద్యను అన్నివర్గాల ప్రజలకు అందించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూలు అసోసియేషన్ అధ్యక్షులు భరత్ చంద్ర మల్లయ్య, కార్యదర్శి విద్య ప్రవీణ్ పవార్, లు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు సంస్కారం, సద్బుద్ధి, సత్ప్రవర్తన, దేశభక్తి పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి స్కాలర్స్ వేణు, రాష్ట్ర బాధ్యులు కాంతి గంగరెడ్డి, శ్రీ భాషిత సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోచారం




**చట్టం న్యూస్ మోస్రా /వర్ని :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని దుర్కి శివారులోని శ్రీ శ్రీ శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మహా శివరాత్రి ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా ప్రతి ఏటా పోచారం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసేటువంటి మహ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం శంభు రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం కోటగిరి మండలం కారేగావ్ గ్రామంలో మహ శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి 11 వ అఖండ శివనామ సప్తహా కార్యక్రమంలో పాల్గొని శివలింగాన్ని పోచారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి పరామర్శ



**చట్టం బాసర :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం బైంసా మండలంలోని లింగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబాజీ పటేల్ కు అనుకోకుండా జరిగిన సంఘటన వలన గురువారం అయన వెంకటేశ్వర హాస్పిటల్ లో అడ్మిట్ కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసన సభ్యులు మరియు MLC ఇన్చార్జి భోస్లే నారయణ రావు పటేల్ * వెంటనే స్పందించి హుట హుటిన ఆసుపత్రి కి వెళ్ళి అయన ఆరోగ్య పరిస్తితి తెలుసుకుని వారిని పరామర్శించారు. ఇట్టి కార్యక్రమం లో కుభీరు మండల ప్రెసిడెంట్ బషీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంక బాబు లవకుశ్ బ్లాక్ కమిటీ ప్రెసిడెంటు శంకర్ చంద్రే తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండల కేంద్రంలో గురువారం జరిగిన ఉమ్మడి నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, కరీంనగర్ కు సంబంధించిన పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని నవీపేట్ తాహసిల్దార్ వెంకటరమణ తెలిపారు. నవీపేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 810 గ్రాడ్యుయేట్స్ ఉండగా 64 మంది టీచర్స్ ఉన్నారు. గ్రాడ్యుయేట్స్ 636 ఓట్లు పోల్ కాగా ఇందులో 396 పురుషులు 239 మహిళలుతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్ 64ఉండగా ఇందులో 59 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 38, మహిళలు 21 తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తాహసిల్దార్ పేర్కొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారని చెప్పవచ్చు.

## ధర్పల్లి ఊర చెరువులో లభించిన గుర్తు తెలియని శవం



**చట్టం ధర్పల్లి.** ధర్పల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో గురువారం ఉదయం ఒక గుర్తు తెలియని మగ శవాన్ని కనుగొన్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మృతుడు తెల్ల నల్లచరల చొక్కా ,తెల్ల పాయింట్ ధరించి ఉన్నాడని ,సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. మృతుని ముఖం గుర్తుపట్టలేనంతగా మారిపోయిందని ఆచూకీ తెలిసినవారు ధర్పల్లి పోలీస్ స్టేషన్లో తెలుపగలరని ఎస్ఐ సూచించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నప్రసాద కార్యక్రమం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ ప్రజల సహకారంతో గురువారం రోజు మహాశివరాత్రి జాగరణ నీలారం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించి ఘనంగా ముగించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో గల భక్తులు, చుట్టుపక్కల గ్రామల ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొని స్వామివారినీ దర్శనం చేసుకుని కోరికలు కోరుకొని ముక్కులు తీర్చుకోవడం జరిగింది.

## ఆలూరు మండల కేంద్రంలో ప్రశాంతంగా పోలింగ్ – 84.45%ఓటింగ్ నమోదు




**చట్టం ఆర్మూర్:**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని 158వ పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ముగిసే సమయానికి 84.45./. శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం ఓటర్ల సంఖ్య 592 పోలైన ఓట్లు 500 పురుషులు 323 స్త్రీలు 177 అంతేకాకుండా, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నమోదైన ఓటింగ్ శాతం అత్యధికంగా నమోదైంది. మొత్తం 39 ఓట్లకు గాను 38 ఓట్లు పోలయ్యాయి, దీంతో 98% ఓటింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. మొత్తం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా సాగిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**చట్టం నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాథోడ్ సజన్, శివా రెడ్డి, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పండరి, ప్రతాప్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, సుజిల్, లక్ష్మణ్, శ్రీను, కరణ్ సింగ్, శ్రీరామ్, రాజు, నాందేవ్, భావ్ సింగ్, రహీం, సర్దార్, రాజేష్, పాండు, సురేష్, రాజు, ఖదీర్, మల్హారీ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పరిశీలన



- **రహదారులపై ఆరబెట్టకూడదని రైతులకు సూచనలు**
- **ఆర్మూర్ ఏసిపి.**

**చట్టం ఆర్మూర్:**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండల కేంద్రంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కల్లెం భోజరెడ్డి, మాజీ సర్పంచ్ కల్లెం మోహనరెడ్డి, సీడ్ కంపెనీ ప్రతినిధులు, రైతులు కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వరరెడ్డి, రైతులతో మాట్లాడి, పంట సాగు విధానాలపై వివరాలు అడిగి, అవసరమైన సూచనలు అందించారు. ముఖ్యంగా, రహదారులపై మొక్కజొన్న ఆరబెట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రైతులకు హెచ్చరించారు. అనవసరమైన ప్రమాదాలను నివారించేందుకు పంటను రోడ్లపై కాకుండా ఇతర ప్రత్యామ్నాయ స్థలాల్లో ఆరబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడ్ కంపెనీ ప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి పండగ వేడుకలు



**చట్టం/ నిజామాబాద్ ప్రతినిధి :** మహాశివరాత్రి ఉత్సవాల్లో బాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని మండల కేంద్రంతో పాటు కుర్నాపల్లి, వడ్డేపల్లీ, ఠానాకలాన్, జానకంపేట్ స్వయంభు శివాలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు తమ ఉపవాస దీక్షలు విరమించేందుకు తరలివచ్చారు. ఆయా గ్రామాలలోని ఆలయ నిర్వాహకుల అద్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఠానాకలాన్, కుర్నాపల్లి గ్రామాలలో గల పురాతన శివాలయాల వద్ద శనివారం అర్ధరాత్రి రథోత్సవాన్ని వైభవంగా కొనసాగిగింది. శివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఠానాకలాన్ గ్రామం లోని శివాలయం వద్ద గురువారం సాయంత్రం కుస్తీ పోటీలు కొనసాగాయి. కుస్తీపోటీల్లో గెలుపొందిన మల్ల యోధులకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా వి.డి.సి చైర్మన్ ఆకుల సురేష్ మాట్లాడుతూ.. గ్రామ శివారు ప్రాంతంలో రహదారికి ఆనుకొని ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించేందుకు భక్తులు తరలివస్తున్నారని, అతి పురాతన ఆలయం గతంలో మట్టిలో కురుకొని, మట్టితో కప్పుకొని ఉండేదని, కాలక్రమేణా ఆలయం బయల్పడడంతో ఆలయంలో గల శివలింగం పూజలకు నోచుకుందని అన్నారు. ఆలయాన్ని గ్రామస్తుల సహకారం తో అభివృద్ధి పరిచమని అన్నారు.ఆలయం వద్ద కొనసాగిన జాతర లో భాగంగా ఆలయ పరిసరాల్లో దుకాణా సముదాయాలు వెలిశాయి. శివరాత్రి ఉత్సవాలకు ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఆ సౌకర్యం కల్పించకుండా గ్రామ విధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పతిష్ట ఏర్పాట్లు చేశారు. ఠానాకలాన్ లో కొనసాగిన కుస్తీ పోటీలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎడపల్లి పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్



**చట్టం, జహీరాబాద్ :** సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 144 సెక్షన్ తో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 73.26 శాతం, ఉపాధ్యాయ నియోజకవర్గంకు సంబంధించి 94.70 శాతం పోలింగ్ నమోదయ్యిందని అధికారులు తెలిపారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం



**చట్టం ఆర్మూర్:**ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన పరమ పుణ్యక్షేత్రమైనటువంటి నవనాథ సిద్ధుల గుట్టపైగల నవనాథ సిద్దేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాసాలు ఉన్నటువంటి భక్తులకు భక్తుల సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రోద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, విచ్చేసి శ్రీశ్రీశ్రీ నందీశ్వర మహారాజ్ వారి ఆధ్వర్యంలో శివాలయంలో అన్న పూజ చేసి అన్నదాన ప్రసాదం వద్ద కొబ్బరికాయ కొట్టి అన్న ప్రసాదం అందరికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో సిద్ధుల గుట్ట ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శంభో శివ శంభో హర హర మహాదేవ...

**భక్తులతోపోటెత్తిన శివాలయాలు**

**నిర్మల్ జిల్లాలో వైభవంగా ముగిసిన శివరాత్రి పండుగ**



**చట్టం ,నిర్మల్ ప్రతినిధి :** శంభో శివ శంభో అంటూ భక్తులు నిర్మల్ జిల్లా పరిధిలోని పలు మండలాల్లో వెలసిన శ్రీ రాజరాజేశ్వర ఆలయం లో భక్తుల సందడి గురువారం నెలకొంది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి తమ ముక్కులను తీర్చుకున్నారు శంభు శివ శంభో హర హర మహాదేవ అంటూ కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం లాంటి సంవత్సరానికి ఒకసారి వచ్చి మహా పర్వదినం మహాశివరాత్రి శుభ సందర్భంగా భక్తులు కోడేలు వదులుతూ రకరకాల పువ్వులతో పాటు బిల్వార్చన కుంకుమార్చన రుద్రాభిషేకం అంకురార్పణ గణపతి లలిత సేవ సుబ్రభాతం మధ్య శివలింగాన్ని అర్చన చేసి ప్రత్యేక అన్న ప్రసన్నతో పూలమాలతో అలంకరించారు అనంతరం బుధవారం రాత్రి జాగరణ చేయగా గురువారం కొందరు పస్తులు దేవుని పేరిట ఒక పొద్దులు పట్టిన వారు ముఖ్యంగా భక్తులు భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్ర సమీపాన పొందినది గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి నది ఒడ్డున సురేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం నేరుగా అమ్మవారి ఆలయానికి బయలుదేరి అక్కడ కుంకుమార్చన రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు అదేవిధంగా ముధోల్ మండలంలో ప్రాచీన కాలంలో వెలసిన ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు కుంటాల మండలం ఓలా సూర్యపూర్ లక్ష్మణ్ చాందా మామడ మండలంలో శ్రీ రాజరాజేశ్వర దిలావర్పూర్ మండలంలోని అతి పురాతనమైన భక్తుల కొంగు బంగారం లాంటి కదిలి పాపేశ్వర ఆలయం భక్తుల సందడి భారీగా నేలకొంది అనంతరం భక్తులు తమ ఉపవాస దీక్షలను విరమించి ముక్కులను తీర్చుకొని ఇంటికి బయలుదేరారు దీనితో జిల్లాల మండలం గ్రామాలలో శివాలయాలు పుణ్యక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడింది.

## సాటాపూర్ లో అన్నదానానికి ముస్లిం సోదరుడు బియ్యం అందజేత



**చట్టం రెంజల్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలోని శివాలయం వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఎకార్ పాషా రెండు క్వింటాళ్ల బియ్యం అందజేశారు.తాను స్వయంగా ఆలయానికి వచ్చి ఉపవాస దీక్షలు విరమించిన భక్తులకు భోజనాన్ని వడ్డించారు.హిందూ ముస్లిం భాయ్ భాయ్,గంగా జమున తహసీబ్ అన్న సూక్తికి ఆయన ఆదర్శంగా నిలిచారు.పండగలు జరుపుకోవడానికి కుల మతాలు అనే తారతమ్యాలు ఉండవని ఆయన చేసిన కార్యక్రమం నిదర్శనంగా చెప్పుకోవచ్చు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పండగను కుల మతాలకు అతీతంగా ఒకరికి ఒకరు సహాయ సహకారాలను అందిస్తూ శాంతియుత వాతావరణంలో ప్రేమానురాగాలు పంచుకుంటూ నిర్వహించుకోవడంతో సుఖ సంతోషాలు,భగవంతుడి ఆశీస్సులు,అష్టైశ్వర్యాలు కలుగుతాయని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భక్తులు,ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,కంఠం గంగారాం,లక్ష్మీ నర్సయ్య గౌడ్,నాగేష్,కడియక్ సాయిలు,ప్రేమ్,నితిన్,సురేష్,గిరి మీసాల నారాయణ,అంకం గంగాధర్,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిస మల్లన్న ఆలయ ప్రాంగణంలో అన్నదానం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని పిస మల్లన్న ఆలయ ప్రాంగణంలో మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో శివ లింగానికి ఘనంగా ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి పెద్ద ఎత్తున సుమారు 2000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రతినిధి జిజి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి మల్లయ్య, గుజరాతి వినోద్, జితేందర్ రెడ్డి, గటడి దినేష్, శేఖర్, రాచర్ల శ్రీనివాస్, వైద్య విలాస్, మోహన్, బాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ సరళి పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



**చట్టం న్యూస్ కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శాసనమండలి ఎన్నికల పోలింగ్ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నర్సింగరావు తోపాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో అదేవిధంగా మేట్ పల్లి పట్టణంలోనూ ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయా పట్టణాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలిసి పోలింగ్ తీరును ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, వివిధ హోదాల పదాధికారులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండలంలో గురువారం ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మాకి శాసన సభ్యులు బోస్లే నారాయణ రావు పటేల్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ముగిసి క్లోజ్ చేసే వరకు ఇక్కడే ఉండి అంతా సవ్యంగా జరిగిందని నిర్ధారించుకున్న బాసర మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు జంగం రమేష్ కార్యకర్తలు. బాసర మండల పోలింగ్ బూత్ 103లో పట్టభద్రుల ఓట్లు మొత్తం 204 లో 170 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 130, మహిళలు 40. ఓటింగ్ శాతం మొత్తం 83.33శాతం నమోదు అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకం లింగారావు, తీగల కృష్ణ గౌడ్, కుమ్మరి భూమేష్, పార్వతుల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను విస్తృత తనిఖీ

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల ఇంజనీరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ శాతం వివరాలను కంట్రోల్ రూమ్ నకు అందజేయాలన్నారు. ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన త్రాగునీరు, అత్యవసర వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు నిరంతరం పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలన్నారు. ఇప్పటివరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లు అనుమతించకూడదని సూచించారు. వరుసలో నిలబడిన ఓటర్లను, పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. అనంతరం కడెం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందజేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు.

## పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రం జెడ్ పి ఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 68వ నంబరు శాసనమండలి ఎన్నికల కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఏర్పాటు చేసిన తాగునీరు, అత్యవసర వైద్య శిబిరాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించవద్దని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయి ఎంతవరకు కట్టుదిద్ధమైన భద్రతను కొనసాగించాలన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ను పర్యవేక్షించిన డీసీపీ, సీఐ



**చట్టం /పరకాల ;**వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పరకాల పట్టణంలోని జూనియర్ కాలేజీ పోలింగ్ సరళిని డీసీపీ రవీందర్ తో పాటు ఎమ్మార్వో సిఐ క్రాంతి కుమార్ ఎస్సై రమేష్ బాబుతో కలిసి పర్యవేక్షించారు. పోలీస్ సిబ్బందికి తగిన సలహా సూచనలు తెలిపారు.

## పోలింగ్ బూత్ ని సందర్శించిన బిజెపి నాయకులు



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట్ మండలంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ఎలక్షన్ బూత్ no442 మరియు టీచర్ ఎమ్మెల్సీ బూత్ నంబర్ 235 సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు యాదవ్ మండల ఇన్చార్జి అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ కార్యక్రమంలో మాసాయిపేట్ మండల అధ్యక్షులు పాపన్న గారి వేణుగోపాల్, మండల ఉపాధ్యక్షులు నవీన్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆకారం బాబు, మండల ప్రధాన కార్యదర్శి సాయి రాము , బూత్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, గౌర గళ్ళ రాములు, మల్లపురం సాయి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి

- **తెలంగాణ -కేరళ అంతరాష్ట్ర యువజన సమ్మేళనంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



**చట్టం /హనుమకొండ;**తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని హరిత హోటల్ లో భారత ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ కేరళ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు ఒక రాష్ట్రం మరొక రాష్ట్రానికి యువతను పంపించి ఆ రాష్ట్ర భాషా , సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా పరస్పర సంస్కృతి సాంప్రదాయ పద్ధతులను తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. కేరళ యువత తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను, అదేవిధంగా స్థానిక చారిత్రక, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కేరళ సంస్కృతి సంప్రదాయాలను గురించి ఇక్కడ యువత తెలుసుకోవాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఎన్నో యువజన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఇలాంటి కార్యక్రమాలతో పాటు ఇంతకుముందు రోడ్డు భద్రత, విపత్తుల నిర్వహణ, తదితర ప్రాధాన్యత అంశాలపై యువజనుల కోసం విరివిగా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు యువత సమాజ సేవ చేసేందుకు వారిని ప్రోత్సహించేలా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువత ద్వారా సమాజానికి విస్తృతమైన సేవలు అందాలన్నారు. తాను కూడా కేరళ రాష్ట్రాన్ని పలుమార్లు సందర్శించానని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడి పట్టణ, గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. కేరళ యువత సాంప్రదాయ దుస్తులను ధరించి ఆ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కనిపిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సుసంపన్నమైన సంస్కృతి సంప్రదాయాలను ఈ సందర్భంగా తెలుసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన కేరళ యువత గురువారం నుంచి ఐదు రోజుల పాటు (ఫిబ్రవరి 27 నుండి మార్చి 3 వరకూ) పల్లె పట్టణ, చారిత్రక ప్రదేశాలను సందర్శించి తెలుసుకుంటారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన కేరళ యువతకు డ్రెస్, టోపీలతో కూడిన కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల గురించి నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజ్ కుమార్, ఇతర అధికారులతో పాటు నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, కేరళకు చెందిన 27 మంది యువతి యువకులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**చట్టం / పరకాల ;**బుదవారం రాత్రి పరకాల పట్టణ కేంద్రంలో గల శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులతో కలసి వీక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రిని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- **పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



**చట్టం /హనుమకొండ;**వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జరిగిన ఎన్నికలకు హనుమకొండ జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ , కాకతీయ డిగ్రీ కళాశాల లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళిని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 4780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి 91.66 ఓటింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 166 ఓట్లు ఉండగా 103 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మండలాల్లో 62.05 శాతం ఓటింగ్ నమోదయింది. మెదక్, నిజామాబాద్,, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 4585 మంది ఓటర్లు ఉండగా 1780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 38.82 ఓటింగ్ శాతం నమోదయింది.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ గ్రంథాలయ చైర్మన్..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ గురువారం తన ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన సతీమణి లీనా తో కలిసి కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఇద్దరు ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా ఉపయోగించుకోవాలన్నారు. తన సొంత మండలంలో ఓటు హక్కు వినియోగించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు

## వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల తీరు పరిశీలించిన



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సమయానుసారంగా ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ కేంద్రాలలో నమోదైన పోలింగ్ శాతం వివరాలను తెలుసుకోవాలన్నారు. అధికారులు వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.

## మహాదేవ స్వామికి ప్రత్యేక పూజలు

- **సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అతిపురాతన శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకడు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శివ జాగరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మాజీ కౌన్సిలర్ లక్ష్మన్, స్రాగ్రాభి, పసుల కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు




**చట్టం :శంకరపట్నం :** ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు గురువారం కేశవపట్నం హైస్కూల్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా సాగిన ఎన్నికలలో మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండల కేంద్రంలోని 24 గ్రామాల పట్టభద్రులు గ్రాడ్ యేట్స్, లకు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయని స్థానిక ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ,దాదాపుగా మండలంలో 70.83% పోలింగ్ అయినట్టు, మొత్తం ఓట్లు,2063 ఉండగా పోలైన ఓట్లు 1479 ఓటింగ్ అయినట్లు,, కృష్ణ ప్రసాద్ తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణులు ఓటర్లు పోలింగ్ కేంద్రం వద్ద ఓటు కోసం క్యూ కట్టి ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

## విడిసి ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం జనపల్లి గ్రామంలో వీడిసి ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నెపల్లి గ్రామంలో అతి పురాతనమైన శివాలయంలో ప్రతి సంవత్సరం శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం శివాలయంలో అన్నా ప్రసాదన్న కార్యక్రమం ఉంటుందని భక్తులు అక్కడికి చేరుకొని ఉపవాస దీక్షలను విరమింప చేస్తారని వారు తెలిపారు. మహాశివరాత్రి దినాన్ని పురస్కరిస్తున్నది ప్రతి సంవత్సరం గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ కుస్తీ పోటీలలో మండలంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి మల్ల యోధులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కుస్తీ పోటీలను వీక్షించడానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కుస్తీ పోటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ వి డి సి ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లను చేసినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ దేవుని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల్ గ్రామ శివారులో గల కుచ్చపైన వెలిసిన బ్రహ్మదేవున్ని గురువారం రోజున మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ బ్రహ్మదేవున్ని దర్శించుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తమ గ్రామ శివారులో గల కుచ్చపైన వెలసిన బ్రహ్మదేవున్నీ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బండ్లు తిప్పుతూ భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడవి లింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, గ్రామ యూత్ అధ్యక్షులు కొరంపల్లి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సామెల్, సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, భిక్కనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొక్కొండ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ జీవన్ గౌడ్, రామానంద్, జీవన్ గౌడ్, సాయిలు, నర్సింలు, బాలరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు బందోబస్తు పరిశీలించిన ఎస్పీ డా.జి. జానకి షర్మిల

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని మిని స్టేడియం లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలీసు రూట్ మొబైల్ అధికారులు, ఆర్మ్డ్ అధికారులతో పోలింగ్ అధికారులను, పోలింగ్ పరికరాలను పోలింగ్ లొకేషన్ లకు పటిష్టమైన భద్రతతో తీసుకువెళ్లడం జరిగింది. నిర్మల్ పట్టణం, దిలావార్పూర్, కుంటాల, భైంసా పట్టణం , ముధోల్ , మామడ , ఖానాపూర్ లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి పోలింగ్ బందోబస్త్, భద్రత పై ఆదేశాలు, పలు సూచనలు చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...**

నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 46. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 12 పట్టభద్రులు, 04 ఉపాధ్యాయ మరియు రెండు ఒకే దగ్గర ఉన్నవి 15 పోలింగ్ కేంద్రాలు దానికి అనుగుణంగా భద్రత చర్యలు చేపట్టారు . నిర్మల్ జిల్లాలో ఎన్నికలలో ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్తు పోలింగ్ కేంద్రాల చుట్టూ కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ పొందుపరిచామని. ఇందులో భాగంగా ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, టీములుగా విభజించామని వీటిలో భాగంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీంతో పాటు అనుకోని సంఘటన సంభవిస్తే దాన్ని ప్రతిఘటించేలా క్విక్ రియాక్షన్ టీంను ఏర్పాటు చేశామని ఇప్పటికే ప్రతి ఒక్క టీం తమ తమ స్థానాలలో విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఎస్పీ గారు తెలియజేశారు. అలాగే ఓటు వేసిన వారిని పోలింగ్ కేంద్రాలలో వేచి ఉండకుండా బయటకు పంపించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ఓటింగ్‌కు వచ్చేవారి వాహనాల పార్కింగ్ చేసుకునేలా, పోలింగ్ స్టేషన్లకు వచ్చిపోయే వారికి అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల బందోబస్తు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.

ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు అభినందనీయం.సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకముగా నిలిచిన పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు అభినందనీయమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలను విజయంగా నిర్వహించండంలో శ్రమించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ ఎన్నికల్లో పోలీసులు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయము పనిచేయడం ద్వారా ఎన్నికల నిర్వహణ మరింత సులభతరం అయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు ప్రేమ్ కుమార్, గోపినాథ్, నవీన్ కుమార్, సైదా రావు, మల్లేష్, ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ రమేష్, ఎస్ఐ లు సంజీవ్, సందీప్, రాహుల్, కె.సందీప్, సాయి కుమార్, రవి కుమార్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సమాజాన్ని జాగృతపరిచేవి కళలు

- **ఆలయ ఈవో చంద్ర శేఖర్ రెడ్డి***
- **కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఏడుపాయల నవదుర్గ భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా మొదటి రోజు బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఏడుపాయల జాతర ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ భక్తికి సంబంధించిన వివిధ కళాకారులు భరతనాట్యం , పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మ భక్తి భావాన్ని కల్గించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు. మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు వారిలో ఉన్న ప్రతిభాపాటవాలు సమాజానికి అవగతమవుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మహాశివరాత్రి, వనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారని

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కాకర్లపూడి రామచంద్ర రాజు, అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రసవతంగా సాగిన కుస్తీ పోటీలో పాల్గొన్న మల్ల యోధులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ ;**మహా శివరాత్రి సందర్భంగా రెండవ రోజు కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులోని రాజ రాజేశ్వరి ఆలయ కమిటీ, సభ్యులు నిర్వహించిన కుస్తీ పోటీలను ఆలయ కమిటీ గ్రామ పెద్దలు నిర్వహించారు, ఉదయం నుండి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా కర్ణాటక మహారాష్ట్ర మల్ల యోధులు భారీగా తరలివచ్చి కుస్తీ పోటీలో పాల్గొన్నారు, విజేతలకు నగదు మొదలు, ఆఖరి విజేతకు రెండు వేల రూపాయలు గ్రామ కమిటీ గ్రామ పెద్దలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్తురి పోచమ్మ ప్రమాదనికి గురై మృతి

- **పరామర్శించిన ప్రభుత్వ విప్ ధర్మపురి**



**చట్టం న్యూస్ కోరుట్ల:**జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన ఎల్తురి పోచమ్మ ఇంట్లో ప్రమాదవశాత్తు కిందపడి తలకు గాయమై మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ గురువారం రోజున పోచమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోచమ్మ కుటుంబానికి అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ ఫీర్మహ్మద్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ వెంట ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ హోదాల పాదాధికారులు కార్యకర్తలు మృతుల కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న దాది మల్లేష్ దంపతులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మొదటిసారి ఎమ్మెల్సీ పట్టు బద్రుల ఎన్నికల్లో ఓటు వేయడం ఎంతో సంతోషంగా ఉందని కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంకీ, చెందిన పట్టు బద్రులు మొదటిసారి భార్యాభర్తలు ఓటు వేయడం ఎంతో గర్వంగా ఉందని దంపతులు తెలిపారు,

## హోం గ్రౌండ్ బాక్స్ క్రికెట్ లో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- **టోర్నమెంట్ ప్రారంభించిన తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావిజేందర్ రెడ్డి**



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్:** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని హోం గ్రౌండ్ బాక్స్ క్రికెట్ లో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ను తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు మానసికంగా, శారీరకంగా ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ట్రోఫీలు మరియు మెడల్స్ స్పాన్సర్ చేసి అందజేశారు.ఈ కార్యక్రమంలో పోరెడ్డి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్ర్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**చట్టం:శంకరపట్నం :** ఎమ్మెల్సీ ఓటింగు సందర్భంగా శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం హై స్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలిసి వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలు కేంద్రం వద్దనే ఉండాలని ఓటు వేయడానికి వచ్చే ఓట్లరకు ఓటింగు విధానం పైన అవగాహన కల్పించాలని, దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను వాహనాల సౌకర్యం ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించి ఓటు హక్కును వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ సమయం పూర్తి అయ్యే వరకు ఎవరూ పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న గ్రాడ్యుయేట్



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో131 పోలింగ్ కేంద్రంలో గురువారం జరిగిన ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ కు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండల కేంద్రంలో నీవివిధ గ్రామాలకు చెందిన గ్రాడ్యుయేట్స్, టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## నాళేశ్వర్ లోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం నాలేశ్వర గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలను విరమింప చేశారు. వారికి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ద్యగాస రిన్, సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాండ్లు, మాజీ ఉప సర్పంచ్ బాలాజీ లక్ష్మణ్, బిజెపి కార్యకర్తలు గణేష్,భూషణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు పెద్ద ఆయుధం..

- **మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో గురువారం ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పులను ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు పెద్ద ఆయుధం. అందరూ బాధ్యతతో వేయాల్సిన అవసరముందన్నారు. ఓటు వేస్తేనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి నాంది పలుకుతామని పేర్కొన్నారు.

## కుప్పకూలిన హెచ్‌సీయూ అడ్మినిస్ట్రేషన్ భవనం పోర్టికో



**హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని పరిపాలన భవనానికి అదనంగా నిర్మిస్తున్న పోర్టికో గురువారం సాయంత్రం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులకు గాయాలు కాగా, వారిని సమీప దవాఖానకు చికిత్స కోసం తరలించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని పరిపాలన భవనానికి అదనంగా చేపట్టిన ఇటీవల పోర్టికో నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ నిర్మాణ పనుల్లో భాగంగా వేసిన కాంక్రీట్ స్లాబ్ గురువారం రాత్రి ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రమాదంలో గాయపడిన కార్మికులను వర్సిటీ అధికారులు అంబులెన్సులో సమీప దవాఖానకు తరలించారు. రాత్రి సమయం కాబట్టి నిర్మాణ కార్మికులు ఎక్కువగా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేపట్టడం వలనే ఈ ప్రమాదం జరిగిందని వర్సిటీ విద్యార్థులు ఆరోపించారు.

## ముగిసిన ఎన్నికల ఎమ్మెల్సీ పోలింగ్

- **ఉపాధ్యాయులు 94 శాతం**
- **గ్రాడ్యుయేట్స్ 82% నమోదు**



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమయ్యాయి, పోలింగ్ కేంద్రాలను నిజామాబాద్ ఆర్డిఓ రాజేందర్ అకాస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ బూత్ నెంబర్ 113 సాయంత్రం 5 గంటల వరకు 15 మంది ఉపాధ్యాయులకు గాను 14మంది 94 శాతం ఓటు వేశారని,అలాగే 339 కి గ్రాడ్యుయేట్లు 228 మంది 82 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తాసిల్దార్ వెంకట్రావు తెలిపారు.

## బీఎస్సి అగ్రికల్చర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**చట్టం న్యూస్ కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్ట వేములవాడ రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల బీఎస్సి అగ్రికల్చర్ కళాశాలను సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కళాశాల యొక్క ఆఫీలియేషన్ పూర్తిగా నా బాధ్యతగా తీసుకుంటానని డాక్టర్ ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.మీరందరూ ఎలాంటి ఇబ్బంది పడొద్దని ఎలాంటి సమస్యలు ఉన్నా నా ద్రుష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తోపాటు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు వివిధ హోదాల పాదాధికారులు కార్యకర్తలు టీచర్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి పండగ

- **ఉదయం నుండి ఘనంగా శివయ్యకు పూజలు**
- **శివాలయాల్లో భక్తుల రద్దీ**



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో శివాలయం, గన్నారం రాజరాజేశ్వర స్వామి శివాలయంతో పాటు వివిధ గ్రామాలలో గురువారం రోజున శివయ్య మందిరాలలో భక్తులు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో గత రెండు రోజులుగా మహాశివరాత్రి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీర్చే పరమేశ్వరుడిగా కొలుస్తామని భక్తులు తెలిపారు. బుధ, గురవారం రెండు రోజులుగా ఉపవాసాలు ఉండి జాగారాలు చేసి గురువారం ఉదయం ఉపవాస దీక్షలను విరమించుకున్నారు. శివాలయ మందిరాలలో ఎక్కడ చూసినా అన్నసత్రాలే దర్శనమిచ్చాయి, శివుని భక్తులు స్వచ్ఛందంగా చందాల రూపకంగా అన్నదాన కార్యక్రమాలకు ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా విరాళాలు అందజేశారు. ప్రకృతిలో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, సుఖంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆలయ కమిటీల సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివరాత్రిని ఘనంగా నిర్వహించారు.

## శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి శోభయాత్ర



**చట్టం :శంకరపట్నం :** శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి శోభయాత్ర గురువారం శంకరపట్నం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిల్వర్ మెడల్ సాధించిన సారంగాపూర్ వాసి



**చట్టం నిజామాబాద్ :**37వ జూనియర్ నేషనల్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ 20242025 హర్యానాలో జరిగిన గేమ్స్ లో మన తెలంగాణ తరపున ఆడిన వారిలో నిజామాబాద్ జిల్లా సారంగాపూర్ మున్సిపల్ చెందిన బగ్గలి మహిమ సిల్వర్ మెడల్ ఘనతను సాధించింది. అతి చిన్న వయసులో ఇంతటి ప్రతిభ చూపి గొప్ప విజయాన్ని సాధించిన, మహిమను పలువురు, ఊరి ప్రజలు, అభినందించారు. ఇంతటి ఘనతను సాధించిన, బగ్గలి మహిమను వారి పి టి సార్ రంగు కృష్ణంరాజు, ఆటలలో తీర్చిదిద్ది, గెలుపుకు కారణమైనందున, పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## సోమేశ్వర ఆలయంలో మహా అన్నదానం

- **హాజరైన పోచారం కుటుంబ సభ్యులు**



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ ;**మహాశివరాత్రి సందర్భంగా, బుధవారం రోజు ఉపవాస దీక్షలతో కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ పరిధిలోని దుర్కి ఆలయంలో రెండో రోజు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు పోచారం సురేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం, నిర్వహించారు. పోచారం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల మండలం ప్రజలు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్


- **95.03 శాతం టీచర్స్, 75.26 శాతం పోలింగ్**



**చట్టం, మెదక్ ప్రతినిధి :** ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రశాతంగా కొనసాగింది. ఎక్కడా కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదు. కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిలు ముందస్తుగా పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి సజావుగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయడంతో ప్రశాంతంగా పోలింగా జరిగింది. ఉపాధ్యాయులు 95.03 శాతం, 75.26 శాతం గ్రాడ్యుయేట్లు ఓటింగ్ లో పాల్గొన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ సరళిని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ , టీచర్స్ మొత్తం పోలింగ్ కేంద్రాలు 43 ఉన్నాయని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్ల పట్ల ప్రజల్లో మంచి స్పందన లభించిందని చెప్పారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల వరకు గ్రాడ్యుయేట్ 75.26 శాతం పోలింగ్ నమోదు కాగా, టీచర్స్ 95.03 పోలింగ్ నమోదు కాబడినదని తెలిపారు. పట్టబద్రులు ఓటర్స్ జిల్లాలో ఎక్కువ ఉన్నందువల్ల 3.30 వరకు పోలింగ్ కేంద్రం లోపల ఉన్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు మరియు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లుకుతావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.


CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## ఆలయం కోనేరులో మునిగి గురుకుల విద్యార్థి మృతి



**చట్టం నాగర్‌కర్నూల్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జేపీ నగర్ ఎస్సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లో విషాదం నెలకొంది. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ కోనేరులోకి పుణ్యస్నానానికి వెళ్లిన విద్యార్థి నీట మునిగి ప్రాణాలు కోల్పోయాడు.వివరాల్లోకి వెళ్తే.. ఎస్సీ గురుకులానికి చెందిన రమేశ్(16) ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నాడు. అయితే నిన్న శివరాత్రి నేపథ్యంలో వెల్దండలోని శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి టెంపుల్‌కు రమేశ్ తన స్నేహితులతో కలిసి వెళ్లాడు. అక్కడున్న కోనేరులో పుణ్యం స్నానం ఆచరించేందుకు రమేశ్ వెళ్లాడు. ఈత రాకపోవడంతో నీట మునిగి ప్రాణాలు కోల్పోయాడు.దీంతో తోటి స్నేహితులు గురుకుల టీచర్లకు సమాచారం అందించారు. పోలీసులు, టీచర్లు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కోనేరులో ఉన్న నీటిని బయటకు తీసి, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్‌బాడీని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే టీచర్ల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు చనిపోయాడని తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భక్తులతో కిటకిటలాడిన కీసరగుట్ట పుణ్యక్షేత్రం



**చట్టం కీసర, ఫిబ్రవరి 27 :** కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వరస్వామివారి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. శంభో శంకర హరహర మహాదేవ అంటూ శివనామస్మరణతో కీసరగుట్ట పరిసర ప్రాంతమంతా శివభక్తులతో మార్మోగింది. శివరాత్రి వేడుకలకు వచ్చిన భక్తులు కీసరగుట్టలోనే జాగరణ చేసి ఒక్కపొద్దును ఖజ్జురతో విడిచి స్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులు నేరుగా కాశీవిశ్వేశ్వరాలయం, శ్రీ లక్ష్మినర్సింహస్వామి, శ్రీ నాగదేవత అమ్మవార్లను దర్శించుకున్నారు. అంతకు ముందు స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, కల్యాణ మండపంలో సామూహిక అభిషేకాలు, రుద్రస్వాహాకార హోమం, ప్రదోషకాల పూజ, హారతి, మంత్రపుష్పం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినంలో భాగంగా అయిదవ రోజు ఈనెల 28వ తేదీ శుక్రవారం స్వామివారికి ఉదయం 5.30 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, కల్యాణ మండపంలో సామూహిక అభిషేకాలు, సాయంత్రం 7గంటల నుంచి ప్రదోషకాల పూజ, హారతి, మంత్ర పుష్పం, రాత్రి 8 గంటలకు వసంతోత్సవం, పుష్పయాగం వంటి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద తొలగింపు షురూ.. రంగంలోకి ఎన్జీఆర్ఐ సిబ్బంది




**చట్టం మహబూబ్‌నగర్ :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే ప్రక్రియ షురూ అయింది. గురువారం నాడు సహాయక చర్యల్లో భాగంగా ఒక వైపు డీ వాటరింగ్ చేస్తూ, మరో వైపు బురదను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకువస్తున్నారు. టీబీఎం మిషన్ సమీపంలో పడిఉన్న సామాగ్రిని కూడా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయితే తప్ప సహాయక చర్యలు చేపట్టే అవకాశం లేదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.బురద తొలగించిఏ పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌లు పర్యవేక్షిస్తున్నారు. సొరంగం నుంచి పెద్ద ఎత్తున బురద బయటకు తీస్తున్నారు. లోకో ట్రైన్ వెళ్లి రావడానికి గంట సమయం పడుతుంది. పెద్ద ఎత్తున కూలీలను ఉపయోగించి.. లోపల హిట్యాచి ద్వారా బురదను బయటికి తకలిస్తున్నారు. భారీ యంత్రం సహాయంతో వీటిని తీసి టిప్పర్‌లలో తరలిస్తున్నారు. ఈరోజు మొత్తం ఇదే కార్యక్రమం సాగుతుందని.. బురద తీసాక పరిస్థితిని అంచనా వేసి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడం ఎలా అనేదానిపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని చెబుతున్నారు.టిబిఎం మిషన్ కట్టింగ్ ప్రారంభం..ఒక వైపు బురద తొలగిస్తూనే మరో వైపు టీబిఎం మిషన్‌ను చిన్న చిన్న బాగాలుగా కట్ చేస్తున్నారు. ఈ భాగాలను కూడా వేరు చేసి బయటకు తీస్తున్నారు. ముందుగా రెండుకిలోమీటర్ల వద్ద బురదను క్లియర్ చేస్తున్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్‌లు.. యూరియా కోసం క్యూ లైన్‌లో పెట్టిన రైతులు



**చట్టం రాయికల్ :** కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లు పెడుతున్నారు. ఆరుగాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే రైతన్నకు కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం సహకరించకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు బారులుదీరాల్సిన దుస్థితి ఏర్పడింది. యూరియా కోసం ఉదయం నుంచే సహకార సంఘాల గోదాములు, రైతు సేవా కేంద్రాల వద్ద అన్నదాతలు బారులు తీరుతున్నారు.తాజాగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూర్ గ్రామంలోని సింగిల్ విండో గోదాం వద్ద యూరియా కోసం రైతులు పడిగాపులు కాశారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్‌లు క్యూ లైన్‌లో పెట్టారు. అయినా కూడా యూరియా దొరుకుతుందనే నమ్మకం లేదని రైతులు వాపోతున్నారు. గతంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు దాటుతున్న చిరుతను ఢీకొట్టిన బైకర్.. తర్వాత ఏం జరిగిందంటే



**చట్టం చెన్నై:** అటవీ ప్రాంతం సమీపంలో రోడ్డు దాటుతున్న చిరుతను బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ఢీకొట్టాడు. ఆ బైక్ రోడ్డు పక్కన పడగా చిరుత రోడ్డుపై కుప్పకూలింది. కొంతసేపటి తర్వాత అది స్పృహలోకి వచ్చింది. లేచి సమీపంలోని చెట్ల పొదల్లోకి వెళ్లిపోయింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తమిళనాడులోని నీలగిరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో గుడలూర్ ప్రాంతానికి చెందిన రాజన్ బైక్‌పై ప్రయాణించాడు. కేరళ, తమిళనాడు సరిహద్దు సమీపంలోని నడుకాని మరపాలెం వద్ద రోడ్డు దాటుతున్న చిరుత పులిని బైక్‌తో ఢీకొట్టాడు.కాగా, ఈ ప్రమాదంలో కింద పడిన బైక్ రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. స్వల్పంగా గాయపడిన రాజన్ పైకి లేచి అక్కడి నుంచి దూరంగా వెళ్లాడు. అయితే బైక్ ఢీకొట్టడంతో చిరుత రోడ్డు మధ్యలో పడిపోయింది. చాలా సేపటి వరకు అది కదలలేదు. ఆ తర్వాత చిరుత స్పృహలోకి వచ్చింది. ఉన్నట్టుండి పైకి లేచింది. సమీపంలోని చెట్ల పొదల్లోకి ఆ చిరుత వెళ్లిపోయింది. మరోవైపు ఒక వాహనంలోని వ్యక్తి మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# బట్టుపల్లి రోడ్డులో డాక్టర్‌పై హత్యాయత్నం.. నిందితుల అరెస్ట్



**చట్టం కరీమాబాద్:** అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడుతో కలిసి భర్తను చంపాలని పథకం వేసిన భార్యను, ప్రియుడిని, వారికి సహకరించిన ప్రియుడి స్నేహితుడు, AR హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్‌ను మిల్స్ కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 20న డాక్టర్ సుమంత్ రెడ్డి కాజీపేటలోని తన క్లినిక్‌లో డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తుండగా బట్టుపల్లి శివారులో SR స్కూల్ దాటిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి చంపడానికి ప్రయత్నించారని ఆయన తండ్రి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఆ ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను అరెస్ట్ చేశారు. వరంగల్ హంటర్ రోడ్‌లోని డాక్టర్ సుమంత్ రెడ్డికి, షిరిడి సాయి నగర్‌కు చెందిన ఫ్లోరా మరియాకు 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం జరిగింది. సంగారెడ్డిలో సుమంత్ రెడ్డి బంధువుల విద్యాసంస్థలు ఉండటంతో వాటిని చూసుకోవడం కోసం 2018 లో ఆయన, ఆయన భార్య ఫ్లోరా మరియా సంగారెడ్డికి షిఫ్ట్ అయ్యారు. అక్కడ డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డి PHC లో కాంట్రాక్టు పద్ధతిన మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తుండగా, భార్య ఫ్లోరా మరియా స్కూల్లో టీచర్‌గా పనిచేస్తుండేది. బరువు తగ్గడం కోసం ఆమె సంగారెడ్డిలోని సిద్దు జిమ్ సెంటర్‌కి వెళ్తుండేది. ఈ క్రమంలో జిమ్ సెంటర్లో కోచ్‌గా పని చేస్తున్న సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లోని ఆదర్శకాలనీకి చెందిన ఏర్రోల్ల శామ్యూల్ పరిచయం ఏర్పడింది. ఇది ఆ ఇద్దరి మధ్య వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం సుమంత్ రెడ్డికి తెలవడంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. ఇట్టి గొడవలవల్ల సుమంత్ రెడ్డి తన ఫ్యామిలీని అక్కడి నుంచి వరంగల్‌కు షిఫ్ట్ చేశారు. 2019లో ఫ్లోరా మరియాకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. జనగామ జిల్లాలోని పెంబర్తి సోషల్ వెల్ఫేర్ కాలేజీలో ఆమె లెక్చరర్‌గా ఉద్యోగం చేసేవారు. తర్వాత ఆ కాలేజీ వరంగల్‌లోని రంగశాయిపేటకు మారడంతో సుమంత్ రెడ్డి వరంగల్‌లోని వాసవి కాలనీలో ఉంటూ కాజీపేటలో ప్రైవేట్ హాస్పిటల్ నడుపుతున్నాడు. ఉదయం వెళ్లి రాత్రి ఇంటికి వస్తుండేవాడు. ఫ్లోరా మరియా మాత్రం శామ్యూల్‌తో తరచుగా ఫోన్‌లో మాట్లాడడం, వీడియో కాల్స్ మాట్లాడడం, సుమంత్ రెడ్డి లేని సమయంలో ఇంటికి పిలిపించుకొని అతనితో వివాహేతర సంబంధాన్ని కొనసాగించడం చేస్తోంది.విషయం తెలియడంతో సుమంత్ రెడ్డికి, ఫ్లోరాకు మళ్లీ గొడవలు మొదలయ్యాయి. దాంతో ఫ్లోరా మరియా, శామ్యూల్‌లు డాక్టర్ సుమంత్ రెడ్డిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. తర్వాత శామ్యూల్ తన స్నేహితుడైన రాజ్ కుమార్ అనే AR హెడ్ కానిస్టేబుల్‌కు విషయం చెప్పాడు. సుమంత్ రెడ్డి హత్యకు సహకరిస్తే సంగారెడ్డిలో ఇల్లు నిర్మించి ఇస్తానని చెప్పాడు. అందుకు AR హెడ్ కానిస్టేబుల్ ఒప్పుకున్నాడు. పదిహేను రోజుల క్రితం శామ్యూల్‌కు ఫ్లోరా లక్ష రూపాయలు ఇవ్వగా ఆయన అందులో రూ.50 వేలు తన ఖర్చులకు ఉంచుకుని మిగిలిన 50 వేలు రాజ్ కుమార్‌కు ఇచ్చాడు.ఈ నెల 20న మధ్యాహ్నం సంగారెడ్డిలో ఒక సుత్తిని కొనుగోలు చేసిన రాజకుమార్ రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్‌పై బయలుదేరి కాజీపేటకు వచ్చాడు. జనసంచారం లేని చీకటి ప్రదేశాన్ని ఎంచుకొని రెక్కీ నిర్వహించారు. పథకం ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డి రాత్రి తన క్లినిక్‌ను ముగించుకొని కారులో బట్టుపల్లి రోడ్డు గుండా రంగాశాయపేటకు వెళ్తున్న క్రమంలో తన వెనుక ఫాలో అయ్యారు. బట్టుపల్లి శివారులో SR స్కూల్ దాటిన తరువాత ఉన్న చిన్న బ్రిడ్జి వద్ద డాక్టర్ తన కారు వేగాన్ని తగ్గించగా అదే అదునుగా భావించిన శామ్యూల్ తనతో తెచ్చుకున్న సుత్తితో కారు వెనుక ఇండికేటర్‌ను పగులగొట్టాడు.ఆ శబ్దానికి డాక్టర్ సుమంత్ రెడ్డి తన కారును పక్కకు ఆపి ఇండికేటర్ వద్దకు వచ్చి చూస్తుండగా శామ్యూల్, రాజకుమార్‌లు సుమంత్ రెడ్డిని విచక్షణారహితంగా కొట్టి, గాయపర్చి, అతడు చనిపోయాడు అని భావించి అక్కడి నుంచి పారిపోయారు. ఈ కేసును వరంగల్ ACP, నంది రామ్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ వెంకట్రత్నం, టాస్క్‌ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్, మిల్స్ కాలనీ ఎస్సై సురేష్, కానిస్టేబుల్ లు బావ్ సింగ్, చంద్రశేఖర్, వెంకన్న, రాజు జెలెందర్, టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ ఎండి గౌస్, టెక్నికల్ గా సహకరించిన AAO సల్మాన్, ఐటీ కోర్ టీం కానిస్టేబుల్ నగేష్ నిందితుల కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఛేధించారు.ఇట్టి కేసులో నిందితులైన A1 ఎర్రోల్ల శామ్యూల్, A2 గాదె ఫ్లోరా మరియా, రాజ్ కుమార్‌లను పట్టుకొని గురువారం రిమాండ్‌కు పంపించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులను వరంగల్ ACP నందిరామ్ అభినందించారు.

## రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్‌లా కాదు చీఫ్ మినిస్టర్‌లా మాట్లాడాలి : కేటీఆర్




**చట్టం ;**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎంకు ఏ పని ఎలా చేయాలో తెలియక ఇతరులపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల నాటి ప్రాజెక్టు పనులను నిపుణులను సంప్రదించకుండానే ప్రారంభించారని, 8 మంది కార్మికులు టన్నెల్ చిక్కుకోవడానికి అదే కారణమైందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇతరులను నిందించడం మానుకుని పనిపైన దృష్టిపెట్టాలని సూచించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో 8 కార్మికులు చిక్కుకున్న ఘటనకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను నిందించడంపై కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డికి పని చేతగాదని మండిపడ్డారు. 'ఆయనకు ఎలా పని చేయాలో తెలియకపోతే ఇతరులపై ఆరోపణలు చేయడం సులభంగా ఉంటుంది. పదేళ్ల కిందటి ప్రాజెక్టు పనులను నిపుణులను, ఇంజినీర్లను సంప్రదించకుండానే మొదలుపెట్టారు. అదే ఇప్పుడు 8 మంది కార్మికులు టన్నెల్‌లోపల చిక్కుకోవడానికి కారణమైంది' అని కేటీఆర్ ఆరోపించారు.కార్మికులు టన్నెల్ చిక్కుకుని ఇన్నిరోజులవుతున్నా ఇప్పటిదాకా వారి ఆచూకీ కనిపెట్టలేకపోయారని, వారి బతికున్నారో మరణించారో కూడా ఎవరికీ తెలియదని అన్నారు. రేవంత్ రెడ్డి ఇతరులపై నిందలు వేయడం మానుకుని పనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, మాటతీరు ముఖ్యమంత్రిలాగే ఉండాలని, చవకబారు మంత్రి లా ఉండకూడదని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోవడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఆ ఆరోపణలను తిప్పికొట్టారు.

## మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి.. ఇన్ఫీలో బలవంతపు లేఆఫ్స్‌పై పీఎంవోకు ఫిర్యాదు చేసిన ట్రైనీలు




**చట్టం ;**కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు క్యాంపస్‌లో శిక్షణ పొందుతున్న దాదాపు 400 మంది ట్రైనీలకు సంస్థ లేఆఫ్‌లు ఇవ్వడం తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఈ వ్యవహారం ప్రధాన మంత్రి కార్యాలయానికి చేరినట్లు తెలిసింది. మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి.. ఇన్ఫీలో బలవంతపు లేఆఫ్స్‌పై పీఎంవోకు ఫిర్యాదు చేసిన ట్రైనీలు దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేయాలంటూ ఇటీవలే ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యల నుంచి.. ఉద్యోగులకు లేఆఫ్స్, ఫ్రెషర్స్ విషయంలో సంస్థ తీరు, శాలరీ హైక్‌లు వంటి కారణాలతో నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఇప్పుడు తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు క్యాంపస్ లో శిక్షణ పొందుతున్న దాదాపు 400 మంది ట్రైనీలకు సంస్థ లేఆఫ్‌లు ఇవ్వడం తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఈ వ్యవహారం ప్రధాన మంత్రి కార్యాలయానికి చేరినట్లు తెలిసింది. బలవంతపు లేఆఫ్‌లపై ట్రైనీలు పీఎంవోకు ఫిర్యాదు చేసినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ తొలగింపులపై ప్రధానమంత్రి కార్యాలయానికి 100కు పైగా ఫిర్యాదులు అందినట్లు సమాచారం.ఈ విషయంలో జోక్యం చేసుకొని తమ ఉద్యోగాలు తమకు తిరిగి ఇప్పించాలంటూ ట్రైనీలు కోరినట్లు తెలిసింది. అంతేకాదు, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరినట్లు సదరు కథనాలు నివేదిస్తున్నాయి. ఇక ఈ వ్యవహారంపై కేంద్ర కార్మిక శాఖ కూడా స్పందించినట్లు తెలిసింది. ఈ మేరకు కర్ణాటక కార్మిక శాఖకు ఫిబ్రవరి 25న నోటీసులు పంపినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ అంశంపై దర్యాప్తు చేసి కేంద్రానికి నివేదిక అందించాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది.

**ట్రైనీలకు ఇన్ఫోసిస్ అల్టిమేటం..!**

రెండేళ్ల క్రితం ఫ్రెషర్ల పట్ల కఠిన వైఖరిని ప్రదర్శించిన ఇన్ఫీ.. గతేడాది వారిని విధుల్లోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే,అందులోనికొందరు ఉద్యోగులనుతొలగించేందుకు సిద్ధమైంది. ఫిబ్రవరి 7వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు క్యాంపస్‌లో శిక్షణ పొందుతున్న దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించింది. వరుసగా మూడు సార్లు అంచనా పరీక్షల్లో విఫలమైన కారణంగా వారిని తొలగిస్తున్నట్లు తెలిపింది. ట్రైనీలను 50 మందితో కూడిన బ్యాచ్‌లుగా పిలిచి వారితో మ్యూచువల్ సెపరేషన్ లెటర్లపై సంతకాలు చేయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసింది. అయితే, ట్రైనీల తొలగింపుపై ఇన్ఫీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. లేఆఫ్‌లకు గురైన ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. లేఆఫ్‌లకు గురైన ట్రైనీలు తాజాగా ప్రధాని కార్యాలయం తలుపులు తట్టినట్లు తెలుస్తోంది.

## శ్రీవారి ఆలయంలో మార్చి నెలలో జరిగే విశేష ఉత్సవాలు ఇవే



**చట్టం తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలోమార్చి మాసంలో జరుగనున్న విశేష కార్యక్రమాల వివరాలను టీటీడీ అధికారులు విడుదల చేశారు. మార్చి 7న తిరుక్కచ్చినంబి శాత్తుమొర, 9న తిరుశేఖరాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయని వివరించారు.10న మతత్రయ ఏకాదశి, 13న తిరుమల శ్రీవారి తెప్పోత్సవాల సమాప్తి, 14న కుమారధారతీర్థ ముక్కోటి, 25న సర్వ ఏకాదశి , 26న అన్నమాచార్య వర్ధంతి, 28న మాస శివరాత్రి, 29న సర్వ అమావాస్య, 30న శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది , శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 7 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,323 మంది భక్తులు దర్శించుకోగా 20,460 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 2.92 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## తీరా తాళికట్టే సమయానికి.. హెచ్ఐవీతో ఆగిన వరుడి పెండ్లి



**చట్టం హైదరాబాద్, ఫిబ్రవరి 26 :** హెచ్ఐవీ ఉన్న విషయాన్ని దాచి ఓ యువకుడు పెండ్లికి సిద్ధమయ్యాడు.. తీరా తాళికట్టే సమయానికి హెచ్ఐవీ ప్రాజెక్ట్ అధికారి రావడంతో పెళ్లిని నిలిపివేశారు. ఈ సంఘటన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా తాడేపల్లిలో జరిగింది. స్థానికులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన ఓ యువకుడి (35)కి 2013లో హెచ్ఐవీ పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. అప్పటి నుంచి మందులు వాడుతూ ఆరోగ్యంగానే ఉన్నాడు. ఈ క్రమంలో యువకుడు ఓ యువతితో పెండ్లికి సిద్ధమయ్యాడు. తాడేపల్లి క్రిస్టియన్ పేటలోని ఓ చర్చిలో రింగులు మార్చుకుని పెళ్లితంతు పూర్తవుతుందన్న సమయంలో అకడకు హెచ్ఐవీ ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్ శాంసన్ సిబ్బందితో వచ్చాడు. వరుడికి హెచ్ఐవీ ఉన్న విషయాన్ని వధువు కుటుంబ సభ్యులకు చెప్పగా.. వాళ్లు పెళ్లిని నిలిపివేశారు. వివాహం ఆగిపోవడంతో పెండ్లి కొడుకు బంధువులు వధువు బంధువులతో గొడవకు దిగారు. దీంతో చర్చి ప్రతినిధులు పోలీసులకు సమాచారం అందించగా.. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు నచ్చజెప్పి పంపించివేశారు.

## నెయ్యిలో రసాయనాలు కలిపాం



**చట్టం తిరుపతి, ఫిబ్రవరి 26:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడినట్టు వచ్చిన ఆరోపణల కేసు దర్యాప్తులో తాజాగా దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రసాదం తయారీ కోసం సరఫరా చేసిన నెయ్యిలో రసాయనాలు కలిపినట్టు నిందితులలో ఒకరైన కెమికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అపూర్వ చావ్డా సిట్ దర్యాప్తులో వెల్లడించినట్టు తెలిసింది. నిందితులు అపూర్వ చావ్డా, విపిన్ జైన్‌ను తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ సిట్ న్యాయవాది అదనపు మున్సిఫ్ కోర్టులో కస్టడీ పిటిషన్లు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా, భోలేబాబా ఆర్గానిక్ డైరీ మాజీ డైరెక్టర్లు విపిన్ జైన్, పొమిల్ జైన్ బెయిల్ పిటిషన్లను ఉపసంహరించుకున్నట్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి జయశేఖర్ ధ్రువీకరించారు. నిందితుడు అపూర్వ చావ్డా బెయి ల్, కస్టడీ పిటిషన్‌పై కోర్టు గురువారం విచారణ జరపనున్నది.

## సికింద్రాబాద్ అశోక హోటల్‌కు బాంబు బెదిరింపు కాల్..




**చట్టం మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 27 :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అశోక హోటల్‌కు బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. బుధవారం రాత్రి బాంబు బెదిరింపు కాల్ రావడంతో.. అటుగా వెళ్తున్న ప్రయాణికులు, చిరు వ్యాపార్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గుర్తు తెలియని ఓ అగంతకుడు నుంచి అశోక హోటల్‌లో బాంబు పెట్టామని కంట్రోల్ రూంకు ఫోన్ కాల్ వచ్చింది. వెంటనే సమాచారం అందుకున్న గోపాలపురం ఇన్‌స్పెక్టర్ నరేష్ తన సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకున్నారు. హోటల్‌లో ఉన్న సిబ్బందిని, కస్టమర్లను బయటికి పంపించి డాగ్, బాంబ్ స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. పోలీసుల తనిఖీల్లో హోటల్‌లో ఏలాంటి బాంబు లేదని నిర్ధారించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గుర్తు తెలియని ఆకతాయి చేసిన పనిగా పోలీసులు తేల్చారు. కంట్రోల్ రూమ్‌కు బాంబు బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శుక్రవారం
28.02.2025


# తూనిక కొలతల అధికారుల జాడేది

- తూనికలు కొలతల తనిఖీ ఏవి సారు
- గూడూరు మండలంలో మోసాలకు పాల్పడుతున్నా వ్యాపారుల
- కాసుల కక్కుర్తి తో సామాన్య ప్రజలను దోచుకుంటున్నా వైనం
- మండలం వైపు కన్నెత్తి చూడని తూనికలు కొలతల అధికారులు
- జోరుగా కాలం చెల్లిన సరుకుల విక్రయాలు
- తూకంలో తప్పులు.. వారు ఇచ్చిందే తీసుకోవాలంటూ జులుం

**చట్టం గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో కాసుల వ్యామోహంతో వివిధ రకాల వ్యాపారస్తులు కొంతమంది ఘరానా మోసం పాల్పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన గూడూరు మండలంలో ప్రతి గ్రామంలో దాదాపు ఐదు నుండి పదిహేను కిరాణా షాపులు ఉన్నాయి. ఈ కిరాణా షాపులలో ఉప్పు నుండి పప్పు వరకు కొనుగోలు చేయవలసిందే కొనుగోలు చేయడానికి వెళ్ళిన వినియోగదారులను స్థానిక వ్యాపారస్తులు నిలువుల దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనాలను తుంగలో తొక్కి అడుగడుగున వినియోగదారులను ఏ మార్చి దోచుకోవడానికి అక్రమ వ్యాపారులు సిద్ధపడ్డారు. ఈ మోసాలకు పాల్పడే అక్రమ వ్యాపారులను నియంత్రించాల్సిన అధికారులు ఎక్కడ కానరావడం లేదు. గూడూరు మండలంలోని వివిధ రకాలుగా వినియోగదారులు మోసపోతున్న పట్టించుకోవడం లేదు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం కొలతల రాళ్ళకు ముద్రలు వేసి వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసి చేతులు దులుపుకుంటున్నారనే వదంతులు వినవస్తున్నాయి. ఇప్పటివరకు కిరాణా షాపులపై తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని గూడూరు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**తనిఖీలు చేసిన దాఖలాలు లేవు**



కిరాణా షాపులలో మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై తనిఖీలు చేయవలసిన తూనికలు కొలతల అధికారులుగూడూరు మండలంలో గల కిరాణా షాపులలో లేదా వివిధ గ్రామాలలో ఉన్న కిరాణా షాపులలో ఇప్పటివరకు ఎక్కడ తనిఖీలు చేసినట్లు దాఖలాలు లేవని, వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మోసాలకు పాల్పడ్డ వారిపై కేసులు పెట్టి జరిమాన విధించి వినియోగదారులకు భరోసా కల్పించాల్సిన అధికారులు ఇప్పటివరకు ఎక్కడ కనిపించకుండా పోయారని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గూడూరు మండలంలో ఇప్పటివరకు ఎక్కడ తనిఖీలు చేసిన దాఖలాలు లేకుండా పోయాయని అన్నారు.

**గృహ నిర్మాణ సామగ్రి కొనుగోలు అవక తవకలు**

గృహ నిర్మాణాల కోసం అని స్టీల్ కొనుగోలు చేసే సమయంలో కొంతమంది వ్యాపారులు టన్నుకు 20 నుంచి 30 కిలోల తగ్గేలా కాంటాలు మార్పులు చేసుకుంటున్నట్లు సమాచారం ఎక్కువ సరుకు కొనుగోలు చేసినప్పుడు మరో యంత్రంపై తూకం వేయించుకొని చెక్ చేసుకోవాలి దుకాణాల్లో ఉండే తూకం రాళ్ళను తూకం వేసుకోవాలి. కొన్ని వే బ్రిడ్జి ఖండాలలో సైతం తూకంలో మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. గృహ నిర్మాణ చేస్తున్న వారిని ఈ వ్యాపారస్తులు నిట్ట నిలువున దోచుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



**మండలం వైపు కన్నెత్తి చూడని తూనికల కొలతల అధికారులు**

గూడూరు మండలంలో వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న కిరాణా షాపులతోపాటు వివిధ వ్యాపారస్తులు సామాన్య ప్రజలను నిట్టనిలుగున దోచుకుంటున్న తూనికల కొలతల అధికారులు మాత్రం ఈ మండలం వైపు కన్నెత్తి చూడడం లేదంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో వ్యాపారస్తులు చేస్తున్న మోసాలను తక్షణమే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

**కాలం చెల్లిన సరుకులను అమ్ముకుంటున్న వ్యాపారులు**

కిరాణా షాపులలో కాలం చెల్లిన సరుకులను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు వ్యాపారస్తులు. మండలంలోని పొనుగోడు గ్రామంలో ఓ కిరాణా షాపులో టమాట పచ్చడి గల ప్యాకెట్ను ఓ వినియోగదారుడు కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి ఆ ప్యాకెట్ పరిశీలించగా దానిపై నాలుగు నాలుగు నెలల క్రితమే కాలం చెల్లిన తేదీని గుర్తించాడు. ఈ విషయంపై స్థానిక కిరాణా షాపు యజమానిని నిలదీయగా నీ ఇష్టం ఉంటే తీసుకో లేదంటే లేదు అని ఆ వినియోగదారుడు పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. చేసేది ఏమీ లేక కాలం చెల్లిన ప్యాకెట్ ను ఆ వ్యాపారి కి ఇచ్చి అక్కడి నుండి వెళ్ళిపోయాడు.



**తూకంలో తక్కువ వారు ఇచ్చిందే తీసుకోవాలంటూ జులు**

గూడూరు మండలం లో వివిధ గ్రామాలలో చికెన్ షాపులు అధికం గా వేలిసాయి. చికెన్ ఇచ్చే తూకంలో 300 గ్రాముల నుండి 400 గ్రాముల వరకు తక్కువ తూకం ఇస్తూ కిల పేరుతో విక్రయిస్తున్నారు. మండల కేంద్రంలోని మటన్ షాపులతోపాటు చాపలు అమ్మే వారు కూడా తూకంలో మోసాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. వారు ఇచ్చే తూకంలో తక్కువ వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై వినియోగదారులు వ్యాపారస్తులను నిలవదీయగా మీ ఇష్టం ఉంటే కొనండి లేకపోతే వెళ్ళిపొండి అంటూ దబాయిస్తున్నారు అని కొందరు ఆరోపిస్తున్నారు.

**వ్యాపారస్తుల అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం**

మహబూబాబాద్ జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి విజయ్ కుమార్ గూడూరు మండలంలో ఏ వ్యాపారస్తులు అయిన అవినీతి కి పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి విజయ కుమార్ తెలిపారు. త్వరలో వ్యాపారులు చేసే మోసాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు.

# వికసిత్ భారత్‌తో ప్రజల జేబు ఖాళీ

- దానితో కొందమంది సంపన్నుల ఖజానా నింపుతోంది
- కేంద్ర బడ్జెట్‌లోనూ సామాన్యులకు ఎలాంటి ప్రయోజనాలు దక్కలేదు
- ప్రపంచ వ్యాప్తంగా భారత్ సుంకాలతో పోరాడుతోంది
- బీజేపీపై ఎక్స్‌లో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శలు



**ఢిల్లీ:** కేంద్రంలోని మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్ ద్వారా దేశ ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయని అన్నారు. కొందరు సంపన్నుల ఖజానాను నింపుతోందని ఆరోపించారు. ఖర్చు చేసేందుకు కోట్లాది మంది ప్రజల వద్ద అదనపు ఆదాయం లేదన్నారు. భారత్ సుంకాలు, వాణిజ్య అడ్డంకులను ఎదుర్కొంటోందని ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'మోదీజీ.. ఖర్చు చేయడానికి కోట్లాది భారతీయులకు అదనపు ఆదాయం లేదు. దేశ జీడీపీలో 60 శాతం ప్రజలు ఖర్చు చేయడంపైనే ఆధారపడి ఉంది. కానీ, దేశంలో 10 శాతం మంది మాత్రమే ఆర్థిక వృద్ధి, వినియోగాన్ని పెంచుతున్నారు. మిగిలిన 90 శాతం మంది నిత్యం అవసరమయ్యే వస్తువులను కొనుగోలు చేయలేకపోతున్నారు. పన్ను చెల్లిస్తున్న ప్రజల్లో 50 శాతం మందికి దశాబ్ద కాలంలో వేతన పెరుగుదల ఆగిపోయింది. గ్రామీణ వేతనాల పెరుగుదలలోనూ అంతే. కేంద్రంలోని ఎన్డీయే విధానాలు అందరి ఆదాయాలను పెంచడంలో విఫలమయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా భారత్ సుంకాలతో పోరాడుతోంది. వాణిజ్యంలోనూ అడ్డంకులున్నాయి. నిరుద్యోగం ఊబిలో యువత చిక్కుకుపోయింది. ద్రవ్యోల్బణం పీడిస్తోంది. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సామాన్యులకు ఎలాంటి ప్రయోజనాలు దక్కలేదు. మీరు చెబుతున్న వికసిత్ భారత్ సాధారణ ప్రజల జేబులను ఖాళీ చేస్తోంది. కొందమంది సంపన్నుల ఖజానా నింపుతోంది' అని మల్లికార్జున ఖర్గే విమర్శలు చేశారు.

# పాపం పాకిస్థాన్!

**ఒక్క గెలుపూ లేకుండానే టోర్నీ నుంచి ఔట్**




**స్పోర్ట్స్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. షెడ్యూల్ ప్రకారం ఆతిథ్య పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య రావల్పిండి వేదికగా గురువారం జరగాల్సిన మ్యాచ్ వర్షార్పణమైంది. ఉదయం నుంచే వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో ఔట్ ఫీల్డ్ మొత్తం చిత్తడిగా మారింది. ఔట్ ఫీల్డ్‌లో మొత్తం నీళ్లు చేరడంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాలేదు. దాంతో టాస్ కూడా వేయకుండానే ఈ మ్యాచ్‌ను అంపైర్లు రద్దు చేశారు. ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. ఇప్పటికే ఈ టోర్నీ సెమీస్ రేసు నుంచి పాకిస్థాన్, బంగ్లాదేశ్ తప్పుకున్న విషయం తెలిసిందే. న్యూజిలాండ్, భారత్ చేతిలో ఓడిన ఆతిథ్య పాకిస్థాన్.. బంగ్లాదేశ్‌తోనైనా విజయం సాధించి తమ అభిమానులను సంతోషపెట్టాలని భావించింది. కానీ ఆ జట్టు ఆశలపై వరుణుడు నీళ్లు జల్లాడు.

**ఒక్క పాయింట్‌తో..**

ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాకిస్థాన్ ఒక్క పాయింట్ తో నిష్క్రమించింది. గ్రూప్‌ఎలో వరుసగా న్యూజిలాండ్, భారత్ చేతిలో ఓడిన ఆ జట్టు ముందుగానే సెమీస్ రేసు నుంచి తప్పుకొన్న సంగతి తెలిసిందే. కనీసం చివరి మ్యాచ్ లోనైనా బంగ్లాదేశ్ పై గెలిచి పరువు నిలబెట్టుకుందామనుకున్న పాక్ కు వరుణుడు షాకిచ్చాడు. వర్షంతో మ్యాచ్ రద్దు కావడంతో బంగ్లా, పాక్ చెరో పాయింట్ పంచుకున్నాయి.

**పాక్ ఆశలు నిరాశ**


ఇక డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఈ టోర్నీ బరిలోకి దిగిన పాకిస్థాన్.. ఒక్క విజయం సాధించకుండానే తమ ప్రస్థానాన్ని ముగించింది. 29 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాకిస్థాన్ దారుణమైన ప్రదర్శనతో తమ అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. మరోవైపు బంగ్లాదేశ్ సైతం భారత్, న్యూజిలాండ్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. పాకిస్థాన్‌తో చివరి మ్యాచ్‌లోనైనా విజయం సాధించాలనుకుంది. గ్రూప్ఏ నుంచి భారత్, న్యూజిలాండ్ సెమీస్ చేరాయి. గ్రూప్ఏలో పాకిస్థాన్ అట్టడుగు స్థానంలో నిలవడం గమనార్హం. ఆదివారం ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ ఫలితంతో గ్రూప్ఏ టాపర్ ఎవరో తెలియనుంది. ఇప్పటికే ఈ టోర్నీలో సౌతాఫ్రికా వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరగాల్సిన మ్యాచ్ కూడా వర్షంతో రద్దయ్యింది. దాంతో ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు.

# విజయోత్సవ ర్యాలీలకు బిజెపి శ్రేణులు సిద్ధం అవ్వండి



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో ఓటింగ్ జరుగుతున్నా పోలింగ్ కేంద్రాలను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సందర్శించారు.పోలింగ్ కేంద్రాలకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి విచేస్తున్న ఉపాధ్యాయులకు, గ్రాడ్యుటర్లకు ఎమ్మెల్యే పోలింగ్ స్లిప్స్ అందజేశారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మేధావులు, ఉద్యోగులు, పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు ఓటింగ్ సరళి, పోలింగ్ శాతన్ని చుస్తే ఓటర్లు బిజెపి బలపరిచిన అభ్యర్థులకే జై కొట్టినట్లు సాంకేతలు వస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు, మోసపూరిత హామీలకు, నిరుద్యోగులకు,ఉద్యోగులకు చేసిన మోసానికి మేధావి వర్గం తగిన బుద్ధి చెప్పిందని నమ్ముతున్నాం అన్నారు. నిరుద్యోగుల పక్షాన, ఉపాధ్యాయుల పక్షాన మండలిలో ప్రశ్నించే గొంతుకలు బిజెపి అని తెలంగాణ ప్రజలు బలంగా నమ్ముతున్నారని ధీమా వ్యక్తం చేసారు. మార్చ్ 3వ తేదీన జరగబోయే లెక్కింపులో బిజెపి రెండు ఎమ్మెల్సి స్థానాలలో ఘన విజయం సాధించాబోతుందని అని ధీమా వ్యక్తం చేసారు. బిజెపి శ్రేణులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# కలెక్టర్ స్పందించకపోవడం బాధాకరం..






**ఏకపక్షంగా ఓట్లని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి..**

(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)ఈ రోజు జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు పాఠశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల ఓట్లను తొలగించారని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని అన్నారు,పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం తప్పుడు ఫిర్యాదు చేస్తే స్పందించిన అధికారులు,తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని కోరితే మాత్రం స్పందించలేరని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన విద్యావంతులకు ఓటు వేసే అవకాశం లేకపోవడం బాధాకరమని మండలాల్లో ఉన్న తహసిల్దార్లు ఏ ప్రాతిపదికన ఓటర్లను తొలగించారో అడిగితే కూడా చెప్పే పరిస్థితి లేదన్నారు,అవగాహన లోపంతో అర్హులైనటువంటి వారి ఓట్లను తొలగించడం అప్రజాస్వామ్యమని,దీనికి కారకులైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని అన్నారు.అన్ని ధ్రువీకరణ పత్రాలు అందజేసిన తర్వాతనే తుది జాబితాలోకి ఓట్లు రావడం జరిగిందని అన్నారు పోలింగ్ బూత్ లోకి వెళ్లి అడిగితే మీ యొక్క ఓట్లు డిలీట్ కావడం జరిగిందని అన్నారు.

# ఎల్ఆర్ఎస్‌కు అందరికీ అవకాశమివ్వాలి



**హైదరాబాద్:** రాష్ట్రంలో అనధికార లేఅవుట్లలో చేపట్టిన నిర్మాణాలన్నింటినీ క్రమబద్ధం చేసుకోవడానికి ఎల్ఆర్ఎస్‌కు అవకాశమివ్వాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. 2020 కన్నా ముందు ఏర్పాటైన అనధికార లే అవుట్లకు ఎల్ఆర్ఎస్‌కు అనుమతిస్తున్న ప్రభుత్వం ఆ తరువాత ఏర్పాటైన వాటిని ఎందుకు క్రమబద్ధం చేయడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఆగస్టు 26, 2020 తరువాత ఏర్పాటైన వెంచర్లలో కొనుగోలు చేసిన లేఅవుట్లను సర్కారు రిజిస్ట్రేషన్ చేయడంలేదు. కనీసం వాటికి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకోవడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఆ వెంచర్లలోని నిర్మాణాలకు అనుమతి రియల్ వ్యాపారులు యూఎల్‌బీ లేదా ఆర్ఎల్‌బీ అనుమతులతో పాటు డీటీసీపీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖ నుంచి అనుమతులు తెచ్చుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. అలాగే సదరు లే అవుట్ రేరాలో రిజిస్ట్రేషన్ అయి ఉండాలని పేర్కొన్నారు

# రికీ పాంటింగ్‌కు ఔట్.. హేమంగ్ బదానీ ఇన్

- ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా ఇంగ్లండ్ మాజీ కెప్టెన్‌కు చాన్స్
- అధికారికంగా ప్రకటించిన డీసీ యాజమాన్యం



**చట్టం స్పోర్ట్స్:** 2025 ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నాన్ ప్లేయింగ్ బృందం మొత్తాన్ని ప్రక్షాళన చేసింది. హెడ్ కోచ్ సహా కీలక స్థానాలన్నిటినీ కొత్త వారితో భర్తీ చేసింది. రికీ పాంటింగ్‌కు ఉద్వాసన పలికాక హేమంగ్ బదానీని హెడ్ కోచ్‌గా నియమించుకున్న డీసీ యాజమాన్యం.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వేణుగోపాల్ రావు, అసిస్టెంట్ కోచ్‌గా మాథ్యూ మాట్, బౌలింగ్ కోచ్‌గా మునాఫ్ పటేల్, స్కౌటింగ్ హెడ్‌గా విజయ్ భరద్వాజ్‌లను నియమించుకుంది. తాజాగా ఈ ఫ్రాంచైజీ ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్‌ను మెంటార్‌గా ఎంచుకుంది. పీటర్సన్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడాడు. 2014 సీజన్‌లో అతను డీసీ కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. కోచింగ్‌కు సంబంధించి పీటర్సన్‌కు ఐపీఎల్‌లో ఇది మొదటి రోల్. పీటర్సన్‌ను మెంటార్‌గా నియమించిన విషయాన్ని డీసీ యాజమాన్యం గురువారం అధికారికంగా ప్రకటించింది.

**2025 సీజన్ కోసం ఢిల్లీ జట్టు..**

కేఎల్ రాహుల్, జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, హ్యారీ బ్రూక్, అషుతోశ్ శర్మ, డుప్లెసిస్, సమీర్ రిజ్వీ, కరుణ్ నాయర్, ట్రిస్టన్ స్టబ్స్, అభిషేక్ పోరెల్, డొనోవన్ ఫెరియెరా, అక్షర్ పటేల్, విప్రాజ్ నిగమ్, దర్శన్ నల్కండే, మాధవ్ తివారి, మన్వంత్ కుమార్, త్రిపురణ విజయ్, అజయ్ మండల్, మిచెల్ స్టార్క్, టి నటరాజన్, ముకేశ్ కుమార్, మోహిత్ శర్మ, దుష్మంత చమీరా, కుల్దీప్ యాదవ్

# కట్నం కోసం దీపక్ హుడా వేధింపులు

- కేసు పెట్టిన భార్య మాజీ బాక్సింగ్ వరల్డ్ చాంపియన్ స్వీటీ బోరా




**చట్టం స్పోర్ట్స్:** అర్జున అవార్డు గ్రహీత, బాక్సింగ్‌లో మాజీ ప్రపంచ చాంపియన్ అయిన స్వీటీ బోరా వరకట్న వేధింపులను ఎదుర్కొన్నారు. ఈ మేరకు ఆమె భర్త, ఆసియా క్రీడల్లో కాంస్య పతక విజేత అయిన దీపక్ హుడాపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. భర్తతో అతని కుటుంబం వరకట్నం కోసం తనను కొట్టారని స్వీటీ ఆరోపించింది. వీరిద్దరూ 2022లో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. హర్యానాలోని హిసార్‌లో హుడాపై స్వీట్ కేసు పెట్టింది. ఈ విషయంపై హిసార్ వుమెన్స్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో సీమా మాట్లాడుతూ స్వీటీ బోరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త దీపక్ హుడాపై ఈ నెల 25న ఎఫ్ఐఆర్ నమోదైందని తెలిపారు. విచారణ కోసం రావాలని రెండు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా.. అతను రాలేదని తెలిపారు.

**డబ్బులు డిమాండ్..**

హుడాపై వచ్చిన ఆరోపణలపై మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ.. అదనపు వరకట్నం కోసం వేధింపులకు పాల్పడడంతో పాటు దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. లగ్జరీ కారు డిమాండ్ చేశాడని.. అది నెరవేరడంతో డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని.. ఎస్‌హెచ్‌వో తెలిపారు. స్వీటీ ఫిర్యాదు మేరకు సెక్షన్ 85 కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు.

# వైభవంగా 'మల్లన్న' పెద్దపట్నం



**చేర్యాల :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రంలో పెద్దపట్నం కార్యక్రమాన్ని బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు వైభవంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు, మహా శివరాత్రిని పురస్కరించుకుని పంచరంగులతో తయారు చేసిన పెద్దపట్నం వద్ద పాటలు పాడుతూ ఒగ్గుపూజారులు సందడి చేశారు.లింగోద్భవ కాలం రాత్రి 12గంటలకు మల్లికార్జున స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రాజగోపురం, రాతిగీరలు తదితర ప్రాంతాల్లో ఊరేగించి, పెద్దపట్నం దాటించారు. భక్తులు పెద్దపట్నం దాటి స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఎమార్ వివాదాల పరిష్కారానికి మరో కమిటీ



**హైదరాబాద్:** ఎమార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిషరించేందుకు న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీని ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, చార్జ్‌షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన అధికారులను కోరారు. వివిధ కేసుల కారణంగా పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిషరించాలని కోరుతూ ఎమార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. చర్చల సందర్భంగా ఎమ్మార్ వ్యవహారానికి సంబంధించిన అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. 2003లో దుబాయ్‌కి చెందిన ఎమార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేందుకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నట్టు వివరించారు. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేశాయని తెలిపారు. 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమార్ ప్రాపర్టీస్‌కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిషారానికి చీఫ్ సెక్రటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రటరీల కమిటీని ఏర్పాటు చేసిందని చెప్పారు.

## గిరిజన శక్తి రాష్ట్ర జిల్లా కమిటీలు రద్దు

**వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం వెంకటేష్ చౌహాన్**



**చట్టం ముషీరాబాద్:** గిరిజన శక్తి రాష్ట్ర జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నామని గిరిజన శక్తి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం వెంకటేష్ చౌహాన్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం తన కార్యాలయం నుంచి పత్రిక ప్రకటన విడుదల చేశారు. గత 8 సంవత్సరాలుగా రాజ్యాంగ హక్కుల కోసం గిరిజన సమాజ అభ్యున్నతి కోసం గిరిజన శక్తి ఆర్గనైజేషన్, రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో రిజర్వేషన్ల పెంపు కోసం గిరిజన యూనివర్సిటీ కోసం అలుపెరుగని పోరాటం చేసిందని గుర్తు చేశారు. గిరిజన శక్తిని గ్రామస్థాయిలో బలంగా నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉన్నందున యువ నాయకత్వాన్ని ప్రోత్సహించి జిల్లా రాష్ట్ర నాయకత్వంలో బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గిరిజన శక్తిని పటిష్టంగా ఉంచడానికి గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయి కమిటీలను నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వ్యవస్థాపక సభ్యులకు సంబంధం లేకుండా ఎవరైనా గిరిజన శక్తి పేరు వాడుతున్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## దుబ్బాకలో టీచర్ల పోలింగ్ హవా

**గ్రాడ్యుయేట్ పోలింగ్ శాతం 65.31 నమోదు**




**చట్టం దుబ్బాక:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగగా.. పట్టణంలోని కేసీఆర్ స్కూల్, జూనియర్ కాలేజ్, మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీచర్స్, పట్టభద్రుల ఓటర్లు వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక గ్రాడ్యుయేట్ పోలింగ్ శాతం 65.31 కాగా టీచర్స్ పోలింగ్ శాతం 94.89 గా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు



**చట్టంహైదరాబాద్, కామారెడ్డి:** ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉపాధ్యాయ, అధ్యాపకులు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ.. పోలింగ్ శాతం కూడా గతం కంటే మెరుగ్గా నమోదైనట్లు తెలుస్తున్నదన్నారు. ఇంతకాలం వివిధ సమస్యలతో ఇబ్బంది పడిన ఉపాధ్యాయ లోకం తనపై విశ్వాసంతో ఓటు వేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన తనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీలు అర్వింద్, రఘునందన్ రావు, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్, ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్ రెడ్డి, పాల్వాయి హరీశ్ బాబు, కాటిపల్లి వెంకట రమణా రెడ్డి ఎంతో సహకరించారని గుర్తు చేశారు. తపస్ సహా అనే ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు సంపూర్ణ, స్వచ్ఛంద మద్దతు ప్రకటించాయని వెల్లడించారు. ఆయా జిల్లాల బీజేపీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారన్నారు. ఆయా సంఘాల ప్రతినిధులుకు, సభ్యులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఓటింగ్‌లో పాల్గొన్న టీచర్లు, లెక్చరర్లతో మాట్లాడటం ద్వారా, ఓటింగ్ సరళి ద్వారా తాను విజయం సాధించబోతున్నట్లు విశ్వాసం కలిగిందన్నారు. తనకు ఓటు వేసిన ప్రతి ఓటరకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మల్క కొమరయ్య పేర్కొన్నారు. విజయం మాదే: హన్మంత రావు, తపస్ రాష్ట్ర అధ్యక్షుడుబీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయం ఖాయమని తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు ధీమా వ్యక్తం చేశారు. ఓటింగ్ సరళిని పరిశీలిస్తే.. అద్భుతమైన పోలింగ్ జరిగింది. విజ్ఞులైన, విద్యావంతులైన, సమాజానికి మార్గదర్శకులుగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపకులు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయం ఖాయమని, ఆయనకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సహా అనేక సంఘాలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. ఆ సంఘ నాయకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. మార్చి 3 తారీఖున వెలువడే ఫలితాల కోసం వేచి చూస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఓటెత్తిన టీచర్లు



**చట్టం హైదరాబాద్:** రాష్ట్రంలో ఓ పట్టభద్రుల స్థానంతో పాటు రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియలో.. చివరి సమయంలో పోలింగ్ కేంద్రాల దగ్గర భారీగా క్యూలు కనిపించాయి. అయితే.. నాలుగు గంటలలోపు క్యూలో ఉన్న వారికి అధికారులు ఓటేసే అవకాశం కల్పించారు. పట్టభద్రులతో పోల్చితే.. టీచర్సే ఎక్కువగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్నట్టు తెలిసింది. వరంగల్‌నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి.. 93.55 పోలింగ్ శాతం నమోదైనట్టు సమాచారం. నల్గొండలో 90 శాతం పోలింగ్ నమోదు కాగా.. వరంగల్ జిల్లాలో 80 శాతం పోలింగ్ దాటినట్టు తెలుస్తోంది. ఖమ్మం జిల్లాలోనూ 80 శాతం దాటింది.

**680 పోలింగ్ కేంద్రాలు..**

కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికలో.. 77.95 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 15 జిల్లాల్లో మొత్తం 680 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 406 పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు కాగా.. 181 ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా.. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు కలిపి 93 కామన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**56 మంది పోటీ..**

తెలంగాణలోని ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ మార్చి 3వ తేదీన నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలకు తరలించి గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో మొత్తంగా 3,55,159 మంది ఓటర్లు ఉండగా.. ఈ స్థానానికి 56 మంది పోటీ చేశారు. అయితే.. ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్యే నెలకొంది. ఇక మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 27,088 మంది ఓటర్లు ఉన్నారు. ఈ స్థానంలో 15 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య, పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మధ్య పోటీ నెలకొంది.

# రాష్ట్రాల మధ్య వివాదాలొద్దు!

- సామరస్య పూర్వకంగా నీటిని పంచుకోవాలి
- మొదటగా తాగునీటి అవసరాలకు ప్రయారిటీ ఇవ్వాలి
- ఎవరికి ఎంత నీటి అవసరం ఉంటుందో ప్రతి 15 రోజులకు ఒకసారి భేటీ కావాలి
- ఏపీ, తెలంగాణకు కేఆర్ఎంబీ సూచనలు



**చట్టం హైదరాబాద్:** తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు ప్రత్యేక సమావేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. రెండు జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునే విషయమై సమావేశంలో చర్చించారు.

ప్రతి 15 రోజులకు ఒకసారి భేటీ..మే నెలాఖరు వరకు తమకు 63 టీఎంసీలు కావాలని తెలంగాణ, 55 టీఎంసీలు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు నిన్నటి సీఈల సమావేశం అనంతరం వివరాలు సమర్పించాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో కనీస వినియోగ మట్టానికి ఎగువన 60 టీఎంసీలకు పైగా నీరు ఉంది. ఉన్న కొద్దిపాటి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు రెండు రాష్ట్రాలకు సూచించింది. తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన నీటిని ప్రణాళికతో వాడుకోవాలని తెలిపింది. పక్షం రోజులకు ఒకసారి పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకెళ్లాలని రెండు రాష్ట్రాలకు సూచించింది. మొదటగా తాగునీటి అవసరాలకు ప్రయారిటీ ఇవ్వాలని రెండు రాష్ట్రాలకు బోర్డు సూచించింది. పంటల సాగు కీలక దశలో ఉన్నందున.. అవసరానికి అనుగుణంగా వృథా కాకుండా నీటిని వాడుకోవాలని తెలిపింది. ఎవరికి ఎంత నీటి అవసరం ఉంటుందో ప్రతి 15 రోజులకు ఒకసారి భేటీ కావాలని బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం సాగర్ నుంచి ఏపీ 7 వేల క్యూసెక్కులు, తెలంగాణ 9 వేల క్యూసెక్కుల వాటర్ డ్రా చేసుకుంటున్నట్లు పేర్కొంది. శ్రీశైలం నుంచి 2, 200 క్యూసెక్కుల నీటిని ఏపీ తీసుకుంటుంది. శ్రీశైలం నుంచి తెలంగాణ కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 2,400 క్యూసెక్కులు డ్రా చేసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. రెండు ప్రాజెక్టులలో ఉన్న 70 టీఎంసీలను సమ్మర్ వరకు పొదుపుగా వాడుకోవాలని కృష్ణా నది యాజమాన్య బోర్డు సూచనలు చేసింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్రిక్తత

- బీజేపీ నేతను పోలీసులు కొట్టారని ఆందోళన
- కయ్యానికి కాలు దువ్విన కాంగ్రెస్, బీజేపీ నేతలు
- రోడ్డుపై బైఠాయించిన బీజేపీ నేతలు.. పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం



**చట్టం మంచిర్యాల:** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నస్పూర్ పరిధిలోని తీగల్ పహాడ్ పోలింగ్ బూత్ వద్ద పోలీసులు, బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య జరిగిన వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. పోలింగ్ రోజున ఉదయం రెండు పార్టీల శ్రేణులు పోలింగ్ బూతు వద్దకు చేరుకున్నారు. అయితే కాంగ్రెస్ శ్రేణులను నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూతుకు దగ్గర్లోకి వెళ్ళనిచ్చి.. తమను దూరంగా వెళ్ల కొట్టారని ఆరోపిస్తూ బీజేపీ నేతలు పోలీసులతో వాదనకు దిగారు. ఈ క్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కమలాకర్ రావును ఓ ఎస్సై కొట్టాడని ఆరోపిస్తూ ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావుకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి వెళ్లారు. కమలాకర్ రావును కొట్టాడన్న ఎస్సైతో వాదన చేశారు. చేయి చేసుకుంటే సస్పెండ్ చేయిస్తానని హెచ్చరించారు. పోలీసుల దాడి సమంజసం కాదని ఏసీపీ ప్రకాష్ తో వాదించారు. తాను కమలాకర్ రావును కట్టలేదని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై వివరణ ఇచ్చారు. చివరకు రామగుండం సీపీ శ్రీనివాస్ రంగ ప్రవేశం చేసి ఇరు పార్టీల వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## రాష్ట్రంలో తుగ్లక్ పాలన

- మోదీని విమర్శిస్తే.. కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కు పడుతుంది
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మండిపాటు



**చట్టం హైదరాబాద్:** తెలంగాణలో తుగ్లక్ పాలన నడుస్తోందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. ప్రధాని మోదీని విమర్శిస్తే.. కేసీఆర్‌కు పట్టిన గతే సీఎం రేవంత్‌రెడ్డికి పడుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. 'గవర్నమెంట్ పనుల టెండర్లు తీసుకోవడం అంటే ఉరి వేసుకోవడమే అన్నట్లుగా మారింది. కేంద్ర ప్రభుత్వం సపోర్ట్ చేయకుంటే ఈ మాత్రం పనులు కూడా కనిపించవు. సీసీ రోడ్లు, చౌరస్తాలో వెలిగే లైట్లు, స్మశాన వాటికలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయి.. వీటిపై చర్చకు వస్తారా రండి. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కోసం 25 ఏళ్లు కొట్లాడినాం.. మూత వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం... తెరిచింది బీజేపీ ప్రభుత్వం. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. అధికారం చేతిలో ఉన్న పని చేసే దమ్ము రేవంత్ కు లేదు.. కానీ కిషన్ రెడ్డి మీద విమర్శలు చేస్తారా? రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా పనులు ఎలా ముందుకు వెళ్తాయి. తెలంగాణలో తుగ్లక్ పాలన నడుస్తుంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్ దగ్గర బస్టాప్ కట్టలేని దుస్థితి. కాచిగూడ, సికింద్రాబాద్, నాంపల్లి రైల్వే స్టేషన్‌లో పనులు చూసి రావాలని రేవంత్‌కు సూచన. మోదీ గురించి మాట్లాడిన కేసీఆర్ ఏమైపోయారో రేవంత్‌కు అదే గతి పడుతుంది. రిటైర్డ్ ఉద్యోగులకు కనీసం బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితి నెలకొంది.. సిగ్గు అనిపించడం లేదా? అని ఈటల రాజేందర్ దుయ్యబట్టారు.

## హెలికాప్టర్లో తిరగాలన్న షోకు లేదు



**చట్టం నాగర్ కర్నూల్:** మరో రెండు మూడు రోజుల్లో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను రెండు, మూడు నెలల్లో పునః ప్రారంభిస్తామన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. ఈరోజు ఎస్ఎల్బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతోంది. హరీష్‌రావు మాటలు పూర్తి అబద్ధాలు.. గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీల గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ వాళ్లు పనులు వదిలిపెట్టి వెళ్లారు. వారు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీల నీళ్లు వచ్చి, మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవి. మేము ప్రజాస్వామ్యుతంగా జరిగిన ప్రమాదంపై అందరూ చూసేందుకు అనుమతి ఇస్తున్నాం. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న మాకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. వాళ్ల హయాంలో 1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టి నామమాత్రపు పనులు చేశారు. వారి హయాంలోనే నీటి పారుదల శాఖ నిర్వీర్యం అయ్యింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరు కూడా పరామర్శకు రాలేదు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దేవాదులలో ఏడుమంది చనిపోతే, అస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయి. హరీష్ ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడారా?, ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేకున్న పరిస్థితి. ఇప్పుడు ఇక్కడకి వచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు.' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## రేవంత్.. బ్లాక్‌మెయిల్ రాజకీయాలొద్దు



**ఢిల్లీ:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆయన స్పందించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. గురువారం ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారా? అని కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే అభివృద్ధి పనులు చేస్తానని చెప్పాడా..? ప్రాజెక్టులకు రూపకల్పన చేశాడా? అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. 'సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసేలా వ్యాఖ్యలు చేస్తున్నారని...రాష్ట్రాలు ఇలా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. 'లేనిది ఉన్నట్టుగా చెప్పడం అలవాటైంది. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు వివిధ విభాగాలతో మాట్లాడి, ఉత్తరాలు రాస్తూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తున్నాను. ఇవాళ బెదిరింపు రాజకీయాలు చేస్తే ఎవరు భయపడేవారు లేరు' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**గాలి మాటలు మాట్లాడుతారో..**

'రేవంత్ రెడ్డి మాటలను నమ్మేవారు ఎవరూ లేరు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని నమ్మి ఇపుడు ఆయన ఎలాంటి గాలి మాటలు మాట్లాడుతారో ప్రజలు అర్థం చేసుకున్నారు. నేనేం ఆయన, కాంగ్రెస్ పార్టీ దయాదాక్షిణ్యాలతో పార్లమెంట్‌లోకి రాలేదు.. నేను తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీని. రేవంత్ మాటలకు నేను జవాబుదారీని కాదు. ముఖ్యంగా ఒక్క విషయంలో అయినా ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే నేను ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించాలని సవాలు చేస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతకాని ముఖ్యమంత్రి, దమ్ము లేని ముఖ్యమంత్రి, మాటలు చెప్పి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తే ఎలాంటి ఆర్థిక ప్రణాళిక చేస్తారో కూడా ఓ కార్యాచరణ లేదు అని విమర్శలు గుప్పించారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎలా డబ్బులు తెచుకుంటారో కూడా ఆయనకు ఓ క్లారిటీ లేదు అని విమర్శించారు. ఇటీవలే ప్రాజెక్టును కేంద్రానికి పంపారు. అది అన్ని మినిస్ట్రీలకు సర్క్యులేట్ చేయాల్సి ఉంటుంది అని చెప్పారు. ఏదో ఇలా పంపగానే అలా అయిపోదు. దానికో సిస్టం ఉంటుంది. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎలాంటి అవగాహన లేకుండా దుందుడుకుగా మాట్లాడటం సరికాదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచించారు.

## విఫలమైతే క్షమించండి

**ఈ మహా కుంభమేళా ఐక్యతకు ప్రతీక**



**ఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉంది' అని మోదీ రాసుకొచ్చారు.

**అంతా సులువు కాదు..**

ఈ సందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. మహా కుంభమేళాలో స్నానం చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నవారి సంఖ్య కొత్త రికార్డులను సృష్టించింది. కుంభమేళా నుండి తిరిగి వెళ్లినవారు వారితో పాటు ఈ పుణ్య జలాలను తమ ప్రాంతాలకు తీసుకువెళ్లి, లక్షలాది మంది చేత కుంభస్నానం చేయించారు. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని ఉదంతం. ప్రయాగ్‌రాజ్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అధికారులు మునుపటి కుంభమేళా అనుభవాల ఆధారంగా నూతన ప్రణాళికను రూపొందించారు. అమెరికా జనాభాకు దాదాపు రెట్టింపు జనాభా ఈ ఐక్యతా కుంభమేళాలో పాల్గొని స్నానాలు చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com